# జగనన్న దెబ్బకు రూ.7.15 కోట్లు మటాష్

ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాటిని తొలగించడానికి రూ.68,11,785 వ్యయం చేస్తోంది. అంటే జగనన్న రాళ్ల దెబ్బకు రూ.7,15,62,935 హుష్ కాకి అయినట్లే.

**ఇదీ జిల్లాలో పరిస్థితి..**

జిల్లాలోని 15 మండలాల పరిధిలో 965 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల పరిధిలో మొత్తం భూ విస్తీర?ం 2,340.54 స్క్వేర్ కిలో మీటర్లు (5,78,016.39 ఎకరాలు) ఉంది. గత వైసీపీ ప్రభుత్వంలో 558 గ్రామాల్లో డ్రోన్ల ద్వారా భూ రీసర్వే నిర్వహించారు. దీనికోసం సర్వేయింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ పర్యవేక్షణలో 240 మంది మండల, గ్రామ సర్వేయర్లు పని చేశారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో హద్దు రాళ్లు తీసుకువచ్చి, గొయ్యి తీసి పాతడానికి ఒక్కొక్క రాయికి రూ.150 చొప్పున ఖర్చు చేశారు. జిల్లాకు మొత్తం 4,54,119 సర్వే రాళ్లు అప్పట్లో తీసుకువచ్చారు. వీటిని వివిధ స్టాక్ పాయింట్ల వద్ద వేశారు. 361 గ్రామాల్లోని పొలాల్లో 4,20,452 సర్వేరాళ్లు పాతినట్లు అధికారులు చెబుతున్నారు. దీనికోసం రూ.6,30,67,800 ఖర్చు చేశారు. ఇంకా ఈ స్టాక్ పాయింట్ల వద్ద 33,667 సర్వే రాళ్లు ఉన్నాయి. వీటి రవాణాకు రాయికి రూ.50 చొప్పున రూ.16,83,350 ఖర్చు పెట్టారు. మొత్తంగా జిల్లాలో జగనన్న భూసర్వేకు గత ప్రభుత్వంలో రూ.6,47,51,150 వ్యయం చేశారు.

**తొలగింపు పూర్తయ్యేనా?**

కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సర్వే రాళ్లపై జగన్ బొమ్మను అధికారు లు తొలగిస్తున్నారు. ఒకరాయిపై జగన్ చిత్రం తొలగింపునకు రూ.15 చొప్పున చెల్లించేందుకు కాంట్రాక్టర్లతో ఒప్పందం కుదుర్చుకున్నారు. జిల్లాలో మొత్తం 4,54,119 సర్వే రాళ్లు (పార్వతీపురం డివిజన్‌లో 2,75,327, పాలకొండ డివిజన్‌లో 1,78,792) ఉన్నాయి. వీటిపై బొమ్మలు తొలగించడానికి ప్రభుత్వం రూ.68,11,785 వెచ్చిస్తోంది. ఇంతవరకు పార్వతీపురం డివిజన్‌లో 1,31,919, పాలకొండ డివిజన్‌లో 92,898 సర్వే రాళ్లపై బొమ్మలు తొలగించారు. ఇంకా 2,28,302 రాళ్లు మిగిలి ఉన్నాయి. ఈ బొమ్మల తొలగింపు గత నెల 25లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ, ఆ ప్రక్రియ పూర్తికాకపోవడంతో ఈ నెల 31 వరకు గడువు ఇచ్చింది. మరో 14 రోజులు గడువు ఉండడంతో సర్వేరాళ్లపై జగన్ బొమ్మల తొలగింపు పూర్తవుతుందో? లేదో? చూడాలి. కాగా, దీనికి సంబంధించి ప్రభుత్వం రూ.68,11,785 నిధులు విడుదల చేసినా ఇంకా జిల్లాకు చేరలేదు. దీంతో ఒప్పందం కుదుర్చుకున్న కాంట్రాక్టర్లు కొంత డైలామాలో పడ్డారు. పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయి. తమకు రావల్సిన డబ్బులు త్వరగా ఇప్పిస్తే త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

**ప్రభుత్వానికి తెలియజేశాం**

నిధులు ఇంకా రాని విషయం వాస్తవమే. ఈ విషయం ఇప్పటికే ప్రభుత్వానికి తెలియజేశాం. పనులు మాత్రం జనవరి నెలాఖరుకు పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నాం

# పలువురు మంత్రులు, ఎంపీలపై సీఎం చంద్రబాబు ఫైర్!

విధి నిర్వహణ విషయంలో సీఎం చంద్రబాబు ఎంత కచ్చితంగా ఉంటారో తెలిసిందే. తాజాగా, అలసత్వం ప్రదర్శించిన పలువురు మంత్రులు, ఎంపీలపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు కావాల్సింది ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు... నాకు కావాల్సింది ఫలితాలు అని వారితో నిర్మొహమాటంగా చెప్పారు. ముఖ్యంగా, సోషల్ మీడియా వినియోగంలో విఫలమయ్యారంటూ చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో, పార్టీ సమావేశానికి ఎంపీలు రాకపోవడం ఏంటని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష?దేవరాయలును ప్రశ్నించారు. పార్టీ సమావేశం కంటే ఇతర పనులే ముఖ్యమా? అని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు... ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రుల సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి సమస్యలను ఇన్చార్జి మంత్రులకు చెప్పి పరిష్కరించాలని, ఎమ్మెల్యే తప్పు చేస్తే ఇన్చార్జి మంత్రిదే బాధ్యత అని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు... ఇన్చార్జి మంత్రులు, ఎంపీలు, జిల్లాల వారీ పనితీరు ఆధారంగా ర్యాంకులు ప్రకటించారు. చంద్రబాబు ప్రకటించిన ర్యాంకుల్లో కృషా?, చిత్తూరు, ఎన్టీఆర్ జిల్లాలు తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. చివరి మూడు స్థానాల్లో కడప, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి జిల్లాలు నిలిచాయి. సోషల్ మీడియా వినియోగంలో మంత్రి ఫరూక్ చివరి స్థానంలో నిలిచారు. ఈ విషయంలో చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలపై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు.

కేంద్ర నిధుల సాధనకు ఎంపీలు, రాష్ట్ర మంత్రుల మధ్య సమన్వయం పెరగాలని అన్నారు. గత ఎన్నికల్లో 53 శాతం అనుకూల ఓటింగ్ నమోదైందని, దాన్ని 60 శాతానికి తీసుకెళ్లడంపై అందరూ కృషి చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు

## రెచ్చిపోయిన బీటెక్ రవి వర్గీయులు.. ఎమ్మెల్సీ అనుచరుడిపై దాడి



పులివెందుల తెదేపాలో వర్గ విభేదాలు బయటపడ్డాయి. బీటెక్ రవి అనుచరులు మరోసారి రెచ్చిపోయారు.

పులివెందుల: పులివెందుల తెదేపాలో వర్గ విభేదాలు బయటపడ్డాయి. బీటెక్ రవి అనుచరులు మరోసారి రెచ్చిపోయారు. తెదేపా ఎమ్మెల్సీ రాంగోపాల్రెడ్డి అనుచరుడు, వేంపల్లికి చెందిన ప్రకాశ్ రేషన్ దుకాణం కోసం పులివెందులలోని పాఠశాలలో పరీక్ష రాయడానికి వచ్చారు. ఈ క్రమంలో ఎగ్జామ్ రాసేందుకు వెళు ్తండగా అతడిని బీటెక్ రవి అనుచరులు ?. (%ూఅనస్త్రతీఖ్రాతీఖుసవంస్త్ర చీవషం) ప్రకాశ్ను వదిలి పెట్టాలని ఎమ్మెల్సీ రాంగోపాల్రెడ్డి భార్య ఉమాదేవి ధర్నాకు దిగారు. పోలీసుల జోక్యంతో ప్రకాశ్ను వదిలేశారు. మరోవైపు గురువారం సాయంత్రం కలెక్టరేట్లో ఇసుక టెండర్ల కోసం బీటెక్ రవి అనుచరులు హంగామా సృష్టించారు. ఆ ఘటన మరవక ముందే శుక్రవారం పులివెందులలో మరోసారి రెచ్చిపోయారు.

## ఈ నెల 20 నుంచి శ్రీవారి సర్వదర్శనం



శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం ఈ నెల 19న ముగియనున్న నేపథ్యంలో సర్వదర్శన ఏర్పాట్లపై... అదనపు ఈవో వెంకయ్యచౌదరి, ఇతర అధికారులతో కలిసి తితిదే ఈవో జె శ్యామలరావు గురువారం సమీక్షించారు. తిరుమల, : శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం ఈ నెల 19న ముగియనున్న నేపథ్యంలో సర్వదర్శన ఏర్పాట్లపై... అదనపు ఈవో వెంకయ్యచౌదరి, ఇతర అధికారులతో కలిసి తితిదే ఈవో జె శ్యామలరావు గురువారం సమీక్షించారు. తిరుమల ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం ఎస్ఎస్ టోకెన్ల జారీ శుక్రవారం ముగిసే అవకాశం ఉందని ఈవో తెలిపారు. 'ఈ నెల 20న సర్వదర్శనం కోరే భక్తులకు 19న తిరుపతిలో సాధారణ ఎస్ఎస్ టోకెన్లు జారీ చేయరు. భక్తులు సర్వదర్శనం క్యూలైన్లో ప్రవేశించి నేరుగా శ్రీవారి దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది. 19న ఆఫ్లైన్లో శ్రీవాణి దర్శన టికెట్లు జారీ చేయరు. 20న తితిదే ప్రొటోకాల్ భక్తులకు మినహా మిగిలిన వారికి వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు చేశారు. ఈ కారణంగా 19న వీఐపీ బ్రేక్ దర్శనం కోసం ఎటువంటి సిఫారసు లేఖలూ స్వీకరించరు' అని ఈవో పేర్కొన్నారు. సమావేశంలో తితిదే జేఈవో వీరబ్రహ్మం, కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఎస్పీ మణికంఠ, ఐటీ జీఎం శేషారెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవో సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ హౌస్‌లో చెట్టు నాటిన హిమాన్షు



మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) కుమారుడు హిమాన్షు రావు.. తన తాత, బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ తో కలిసి ఉన్న ఓ సూర్తిధాయక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో కుటుంబ విలువలు, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక విషయాలను నొక్కి చెబుతున్నాయి. ఇందులో ఎర్రవల్లి ఫామ్ హౌస్లో తాత కేసీఆర్ పర్యవేక్షణలో వ్యవసాయ పనులు చేస్తూ కనిపించాడు. హిమాన్షు తన తాత మార్గదర్శకత్వంలో నడుస్తున్నట్టు దీని ద్వారా ప్రస్ఫుటంగా తెలుస్తోంది. నేలను చదును చేయడం, చెట్లు నాటడం వంటి పనులు చేస్తూ కనిపించాడు. ఈ వీడియోను షేర్ చేసిన హిమాన్షు.. "ఉత్తమమైన వాటి నుండి నేర్చుకోవడం. వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడానికి అడవుల పెంపకం చాలా అవసరం. మన సహజ వనరులను రక్షించుకోవడం, సంరక్షించడం మన బాధ్యత" అని క్యాప్షన్ లో రాశాడు. పర్యావరణ అనుకూల కార్యక్రమాలను ప్రోత్సహించడంలో, పెద్దల నుండి సాంప్రదాయ పద్ధతులను నేర్చుకోవడంలో యువతరం పాత్రను హైలైట్ చేసే ఈ వీడియో నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. హిమాన్షు చెట్ల పెంపకంలో చురుకుగా పాల్గొనడం తెలంగాణలో పర్యావరణ స్థిరత్వం గురించి అవగాహన కల్పించడానికి అతని కుటుంబం చేస్తున్న ప్రయత్నాలకు ఈ వీడియో ప్రతిబింబంగా నిలుస్తోంది. వైరల్ అవుతోన్న ఈ వీడియోలో హిమాన్షు ఎర్రవల్లి ఫామ్ హౌస్లో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైనట్టు తెలుస్తోంది. చేతిలో పలుగు, పారతో వ్యవసాయ పనులను చేస్తూ.. మొక్కల కోసం గుంత తవ్వాడు. మొక్కలు నాటుతూ వాటికి పురుగు లాంటివి పట్టకుండా ఎరువులు చల్లి.. నీళ్లు పోశాడు. ఇక హిమాన్షు ఈ పనులు చేస్తున్నప్పుడు కేసీఆర్ పక్కనే నిల్చొని సూచనలిచ్చారు. వ్యవసాయం, మొక్కల పెంపకం గురించి కూడా క్షుణ?ంగా వివరించినట్టు తెలుస్తోంది.

## రష్యా తరపున యుద్ధం చేస్తున్న 16 మంది భారతీయులు మిస్సింగ్




ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో రష్యా తరపున పోరాడుతున్న 16 మంది భారతీయులు కనిపించకుండా పోయినట్టు విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో 126 మంది భారతీయులు పాల్గొన్నట్టు సమాచారం ఉందని తెలిపారు. వీరిలో 96 మంది సైన్యం నుంచి బయటకు వచ్చారని చెప్పారు. వీరిలో కొందరు స్వదేశానికి తిరిగొచ్చారని వెల్లడించారు. ఇప్పటి వరకు యుద్ధంలో పోరాడుతూ 12 మంది మరణించారని తెలిపారు. అక్కడే ఉండిపోయిన వారిని త్వరగా స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## తాండవ మల్లేశ్వరా మన్నించు,



**అశ్లీల నృత్యాలు అట్టహాసంగా జరిగాయి.**

సంస్కృతిసాంప్రదాయాలను సనాతన ధర్మ మార్గంలో ఆచరించి చూపాల్సింది పోయి పరమశివుని ఎదుటనే అసభ్య రికార్డింగ్ డ్యాన్సులతో అపచారానికి ఓడి కట్టారు కొత్తపల్లి మండల కేంద్రంలోని అతి ప్రాచీన శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి వేద కాలం నుండి కొలువై ఉన్నాడు. అతిపురాతన ఈ ఆలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉంది ప్రతి ఏటా సంక్రాంతికి ఉత్సవాలు కళ్యాణాలు జరిపే సంప్రదాయ పరంపరకొనసాగుతుంది అయితేఆలయనిర్వాహక పెద్దలు భక్తుల నుండి స్వామివారి ఉత్సవాల పేరిట వసూలు చేసిన డబ్బులను ఇలాంటి అసయమైన అశ్లీల రికార్డింగ్ డ్యాన్సులకు ఖర్చు చేయడం పై పలువురు భక్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఒకవైపు దేశం మొత్తం సనాతన ధర్మం వైపు పయనిస్తూ ఉంటే తాండవ మల్లేశ్వర స్వామి ఆలయం ఎదుటనే ఇలాంటి అపచార అశ్లీల తాండవ తైతక్కలు ఏంటని మండిపడ్డారు. ఆధ్యాత్మిక, ధార్మిక ప్రవచనాలతో హరికథ, పురాణ వచనాలతో భక్తులకు ఉల్లాసాన్నికలిగించాల్సిన నిర్వాహకులు ఇలాంటి అసభ్య రికార్డింగ్ డాన్సులను ఏర్పాటు చేయడంపై పలువురుఅసహ్యించుకుంటున్నారు కనీసం ఆర్కెస్ట్రానిర్వహించడానికి కూడా పోలీసులు అనుమతించరు అలాంటిది ఏకంగా రెండు రోజులపాటు అర్ధరాత్రి మొదలుకొని తెల్లవారుజాము వరకు రికార్డింగ్ డాన్సులకు ఎలాఅనుమతిఇచ్చారని భక్తులు ప్రశ్నిస్తున్నారు. కళ్లెదుటే రికార్డింగ్ డాన్సులు, అసభ్యకర భంగిమలతో స్టేజిపై ఆరు మంది మహిళ డాన్సర్లు నృత్యం చేస్తుంటే కూడా కల్లప్పగించి ఎంజాయ్ చేయడమేకాకడాన్సర్లను చిత్రీకరిస్తున్న యువకుల నుండి పోలీసులే సెలోఫోన్లను లాక్కోవడం విడ్డూరం. నిర్వాహకులు వేలాది రూపాయలను అధికారులకు ఇచ్చి రెండు రోజులపాటు రాజకీయఅండదండలతో నిర్విఘ్నంగా పూర్తిచేయడం పలు విమర్శలకు దారితీసింది

## రాష్ట్ర ప్రజలకు అన్నీ మంచి రోజులే

విశాఖ ఉక్కు అంటే కేవలం పరిశ్రమ మాత్రమే కాదని, ఆంధ్రుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉన్న అంశం అని తెలిపారు. విశాఖ ఉక్కు... ఆంధ్రుల హక్కు అని స్పష్టం చేశారు

## వీటీడీఏల లక్ష్యానికి ఐటీడీఏ తూట్లు

కేంద్ర, రాష్ట్ర నిధులతో మౌలిక వనరుల నిర్మాణాలు సాగుతున్నా వీటీడీఏలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేసి, గ్రామస్థాయి అభివృద్ధి పనులన్నీ గిరిజనులతోనే చేయించాలన్న ఊసే అధికారులకు లేకుండా పోయింది. క్రమేణా అధికారులే ఈ వీటీడీఏలను నిర్వీర్యం చేశారు. ప్రస్తుతం మన్యంలో అన్ని ఇంజనీరింగ్ శాఖల పనుల్లో మెజారిటీ పనులు గిరిజనేతర కాంట్రాక్టర్ల గుప్పెట్లోనే నడుస్తున్నాయి. గిరిజనులు కేవలం ఆయా పనుల్లో పని చేస్తున్నారు. తమ గ్రామాల్లో సాగే పనులను తామే నిర్వహించుకోవచ్చన్న ఆలోచననే వారికి లేకుండా ఇంజనీరింగ్ శాఖలు వ్యవహరిస్తున్నాయి. మన్యంలో సుమారు 800కు పైగా వీటీడీఏలు ఉన్నాయి. ఇవి ఉన్న గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నా అవన్నీ వీటీడీఏలకు తెలియకుండానే జరుగుతున్నాయి. అసలు వీటీడీఏలు అమలులో ఉన్నాయన్న విషయమే తెలియని అధికారులు కూడా ఉన్నారు. వీటీడీలు అమలులో ఉన్న సమయంలో ప్రభుత్వానికి గిరిజన గ్రామాల్లో పట్టు ఉండేది. అధికారులు దళారీ విధానాలనే ప్రోత్సహించడంతో క్రమేణా ప్రభుత్వానికి గ్రామాలపై పట్టు సడలింది. ప్రతి రెండేళ్లకు ఒకసారి వీటికి ఎన్నికలు జరపాల్సి ఉండగా చాలా ఏళ్లుగా వీటికి ఎన్నికలే లేవు.

**పనుల పరిధిని రూ.50 లక్షలకు పెంచాలి**

వీటీడీఏలు చేపట్టే పనుల పరిధిని 25 ఏళ్ల క్రితం ఉన్న రూ.10లక్షలు నుంచి కనీసం రూ.50లక్షలకు పెంచితే ఆయా విలువ కలిగిన పనులు ఆయా గ్రామాల్లో గిరిజనుల పరిపుషి'కి దోహదపడతాయి. ఎంతటి పెద్ద పనినైనా రీచల పద్ధతిలో విభజించితే అన్ని పనులూ వీటీడీఏల ద్వారా చేయించే వీలుకలుగుతుంది. త్వరలో విజన-2047 డాక్యుమెంటు రూపకల్పన నేపథ్యంలో గిరిజనాభివృద్ధికి సంబంధించిన వీటీడీఏ కీలకం కానుంది. ప్రస్తుతం చీఫ్ సెక్రటరీగా ఉన్న విజయానంద్ మూడు దశాబ్దాల క్రితం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా పని చేసినందున విజన డాక్యుమెంటులో గిరిజనుల భాగస్వామ్యానికి ప్రాధాన్యమిస్తే గిరిజనాభివృద్ధికి సార్థకత చేకూరుతుంది.

## ఈ నెల 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి నిర్వహించనున్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజునే ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించనున్నారు. బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న 2025-26 వార్షిక బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఇక, మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి.



# సంఘమిత్ర 31 వా వార్షికోత్సవం విజయవంతం చేయండి.






**నిరాశ్రిత బాలుర ఆవాసం సంఘమిత్ర.**
**వివాహాలకు,శుభకర్యక్రమాలకు ఉచితంగా స్టీల్ గ్లాసులు,ప్లేట్స్ అందిస్తాం.**
**మహిళల స్వయం ఉపాధి కి ఉచిత మెహందీ శిక్షణా తరగతులు.**

నంద్యాల ప్రతినిధి. జనవరి 17 పల్లె వెలుగు ):బడుగు,బలహీన ,అణగారిన పేదప్రజల కు తోడుగా ఉంటూ వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపి సమాజంలో గౌరవాన్ని కల్పిస్తున్న సంఘమిత్ర 31 వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘమిత్ర అధ్యక్ష కార్యదర్శులు చిలుకూరి శ్రీనివాసులు,కర్నాటి నాగ సుబ్బారెడ్డి లు ఆహ్వానం పలుకుతున్నారు.ఈ సందరరేగా సంఘమిత్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వార్షికోత్సవం వివరాలను వెల్లడించారు.ప్రదమనంది లోని వైయస్సార్ కళ్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి హాజరవుతారని అన్నారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు తోడుగా ఉంటూ సమాజంలో సమాన గౌరవాన్ని కల్పించడమే సంఘమిత్ర ధ్యేయం అన్నారు.సంఘమిత్ర ప్రారంభంలో నలుగురితో ప్రారంభించి ఎందరో దాతల సహకారంతో నేడు 60 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు.ప్రధానంగా సంఘమిత్ర విద్య,వైద్యం,సమాజం,స్వావలంబన అనే నాలుగు అంశాల పై గత 31 ఏళ్లుగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు.సాంప్రదాయాలు మరచిపోకుండా అమ్మ చేతి గోరుముద్దలు,బోగి పండ్లు,వినాయక విగ్రహ ఏర్పాటు,దసరా,దీపావళి,ఉగాది పర్వదినాల్లో జరిగే వేడుకలు సంఘమిత్ర విద్యార్థులు తమ ప్రతిభ చాటుకుంటున్నారు అన్నారు.గత 12 ఏళ్లుగా దాదాపు 40 చెంచు గూడెం లలో సంచార వైద్యశాల ఏర్పాటు చేసి ఇప్పటికీ 12 వేల మందికి వైద్య సహాయం అందించామని పేర్కొన్నారు.స్వచ్ఛభారత్,పర్యావరణ పరిరక్షణ భాగంగా పలు ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేశామన్నారు.వివాహాలు, శు భకార్యక్రమాల్లో ప్లాస్టిక్ నివారణకు తమ వంతు సహాయంగా స్టీల్ గ్లాసులు,స్టీల్ ప్లేట్స్ ఉచితంగా అందిస్తూ కార్యక్రమం అయిపోయిన తర్వాత తిరిగి తీసుకుంటామని ఎవరైనా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.సంఘమిత్ర లో ఇక్కడ ఉండి చదువుకొని దాదాపు 80 మంది విద్యార్థులు ప్రభుత్వ,ప్రవేటు రంగాల్లో స్థిరపడి సంఘమిత్ర కు సహస్య సహకారాలు అందిస్తున్నారని అన్నారు.గతంలో దాన కరు?డు,పేదల పాలిట పెన్నిధి స్వర్గీయ పార్లమెంట్ సభ్యులు ఎస్.పి.వై.రెడ్డి సంఘమిత్ర విద్యార్థులకు ప్రతి రోజు ఉచితంగా పాలు ఇచ్చేవారని అన్నారు.ఆయన మ ృతితో పాలకు ఇబ్బంది పడుతున్నా విషయాన్ని కె.ఎస్.కె.న్యూస్ ప్రతినిధి ద ృష్టికి తీసుకొని పోవడంతో దాతలు ఎవరైనా సంఘమిత్ర విద్యార్థులకు పాల సౌకర్యం కల్పించాలని వార్త ప్రచురించడం అయినా విషయం అందరికీ తెలిసిందే.కె.ఎస్.కె.న్యూస్ కు స్పందించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నాటి నుంచి నేటి వరకు గత రెండేళ్లుగా రోజు 10 లీటర్ల పాలు సంఘమిత్ర విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు.అలాగే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించి జీవనోపాధి కై కుట్టు శిక్షణా తరగతులు నిర్వహించి కుట్టు మిషన్లు అందించి,చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందించిన విషయాన్ని గుర్తుచేశారు.విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణతో పాటు,గ్రంథాలయాల ద్వారా ఆధ్యాత్మిక చింతన,దేశ భక్తిని విద్యార్థుల్లో పెంపొందిస్తున్నామని అన్నారు.మహిళల స్వయం ఉపాధి కోసం మెహందీ ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని మహిళా మూర్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహా యజ్ఞంలో సంఘమిత్ర అభివ ృద్ధికి,సేవా కార్యక్రమాలకు ప్రత్యక్షంగా,పరోక్షంగా సహాయ,సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్క మనసున్న మహారాజుకి హ ృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస పాండే ,వెంకటేశ్వర్లు,మహేశ్వర రెడ్డి, శిరిగిరి విజయశ్రీ, వేంకటేశ్వరి,చింతల పల్లె వాసు తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం ఆవిర్భావం

**-అధ్యక్షులు: డాక్టర్ రవి కృష్ణ**

**-ప్రధాన కార్యదర్శి: ఎం.పీ.వి.రమణయ్య**





నంద్యాల ప్రతినిధి. జనవరి 17 .పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అనుబంధంగా నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం( దివ్యాంగుల క్రీడా సంఘం) ప్రారంభించారు.అధ్యక్షులుగా డాక్టర్ గుర్రాల రవిక ృష?, ప్రధాన కార్యదర్శిగా ఎం.పీ.వి. రమణయ్య, ఉపాధ్యక్షులుగా బాబా ఫక్రుద్దీన్ షేక్, సంయుక్త కార్యదర్శిగా మధు కుమార్, కోశాధికారిగా ఆలా మధు, కార్యవర్గ సభ్యులుగా వెంకటరావు, కోనేటి కళ్యాణి, వీరభరతుడు లతో కార్యవర్గం ఏర్పడింది.ఈ సందరరేగా అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, ప్రధాన కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య మాట్లాడుతూ దివ్యాంగుల క్రీడలను ప్రోత్సహించడానికి, దివ్యాంగ క్రీడాకారులకు సహాయ సహకారాలు అందించడానికి ఈ సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన క్రీడా విధానంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో దివ్యాంగ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, దివ్యాంగుల క్రీడాభివ ృద్ధికి ప్రణాళిక ప్రకటించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.నూతన కార్యవర్గానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు అభినందనలు తెలిపారు.

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



నంద్యాల రూరల్, జనవరి 17పల్లె వెలుగు నంద్యాల ప్రభుత్వాసుపత్రి లో పనిచేసే శానిటేషన్ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనం వెంటనే ఇవ్వాలని వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఏపీ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందరరేగా సిఐటియు జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు టి, మద్దులు సీఐటీయూ కార్యదర్శి వి, బాల వెంకట్ ఏపీ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని వారికి కనీస వేతనం 26 వేల వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ ఏ నెల మెసేజ్లు ఆ నెలలోనే ఇవ్వాలని కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలనికోరారు.టెండర్లు మారుతున్న సమయంలో ప్రతినెల కచ్చితంగా వేతనం ఇచ్చేలాగా ఎంవోయూలో పొందుపరచాలని అన్నారు. అలాగే పనికి తగ్గట్టు కార్మికులను పెంచాలని అన్నారు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని లేకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఉద ృతం చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మహేష్, చెన్నయ్య, గురు స్వామి చెన్నమ్మ %జు%, నాగలక్ష్మి %వా%, లక్ష్మి పి నాగలక్ష్మి, హరిప్రియ తో పాటు 50 మంది శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారము ఫ్రైడే డ్రైడే పాటిస్తే పాటించాలి





కర్నూలు పల్లె వెలుగు.....శుక్రవారము కర్నూలు నగరంలోని గడ్డ పట్టణ ప్రాథ:మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తెలుగు గేరీలో ఫ్రై డే-డ్రైడే కార్యక్రమములో మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు. సీజనల్ వ్యాధు లు ప్రబలకుండా తీసుకోవలసిన చర్యలగురించి మరియు దోమల వలన వచ్చే డెంగ్యూ, మలేరియా,చికూన్ గున్యా, ఫైలేరియా,మెదడువాపు వంటి ఇతర వ్యాధుల గురించి వివరించినారు మరియు పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి చుట్టూ పరిసరాలలో నీటి నిలువలు ఏర్పడి అందులో దోమలు వ ృద్ధి చెంది పై వ్యాధులు సంభవిస్తాయని తెలిపారు,కావున ఇంటి పరిసరాలలో పాడైన వస్తువులన్నింటిని ఎప్పటికప్పుడు తొలగిం చుకుంటూ నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. . ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారము ఫ్రైడే డ్రైడే పాటిస్తే దోమలను,గుడ్లు,లార్వా, ప్యూపా దశలోనే చంపి వేయగలుగుతామని తెలి పారు.. ఆరోగ్యకార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలతో కలిసి కాలనీలో ఇంటింటికి తిరిగి ఏడిస్ లార్వాలను గుర్తించి వాటిని నిర్మూలించేందుకు చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆశా కార్యకర్తలతో లార్వా ఉన్న ప్రదేశా లపై పిచ్చికారి చేయించినారు..ప్రభుత్వం ఆసుపత్రు లలో జ్వరానికి సంబంధించిన అన్నీ రక్త పరీక్షలు ,మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు, ఈ కార్యక్రమములో డిప్యూటీ డెమో చంద్ర శేఖర్ రెడ్డి ,ఆరోగ్య విద్యా బోధకురాలు పద్మావతి ,సచివాలయ ఆరోగ్య కార్యకర్త నాగమ్మ , రిసోర్స్ పర్సన్ సునీత , తిరుపతమ్మ ఆశా కార్యకర్త మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరం




కర్నూలు పల్లె వెలుగు. శుక్రవారం వీదీ సంఘం తులిషా పురం కర్నూలు జిల్లా ఈ కార్యక్రమానికి కిమ్స్ హాస్పటల్ వారి సహకారముతో తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ సారధ్యంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ జెట్టి ప్రభుదాసు ఉచిత గుండె వైద్య శిబిరం ప్రారంభించడం అయినది కిమ్స్ హాస్పటల్ సారాద్యంలో మనిషికి ముఖ్యమైనది గుండె అవసరం ఈ విధమైన ఉచిత వైద్య శిబిరాలు ఆరోగ్యమును కాపాడుకొనగలరు బిపి షుగర్ టుడికో ఉచితముగా నిర్వహించి వైద్య వైద్య చికిత్స చేసిన డాక్టర్ అరుణ కందుకూరి కిమ్స్ హాస్పిటల్ వైద్య బ ృందం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ జాషువా డానియల్ బైన జాన్ వెన్సన్ పాల్ నాగన్న స్థానిక సంఘము వారు ఆనందం మార్కు లక్ష్మన్న సామేలు సంఘ పెద్దలు సంపూర? సహకారం అందించిరి. అనేకమంది పుచ్చుకొనురి సద్వినియోగం చేసుకొని తెలియజేసిరి ప్రాపర్టీ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఏర్పాటు చేసి అనేకులకు సంతోషిదాయకము విశ్రాంత డిజిపి వైద్య శిబిరాల ద్వారా అనే మీ గుండెకు సంబంధం ప్రతి పరీక్ష రక్షించుకొని మీ ఆరోగ్యమును కాపాడుకొనగలరని ప్రజలకు తెలియజేశారు.

# పల్లకి చతుర్ధ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్







నంద్యాల ప్రతినిధి. జనవరి 17 . పల్లె వెలుగు ):నంద్యాల గాంధీ చౌక్ నందు పెద్ద పోస్ట్ ఆఫీస్ ఎదురుగా శ్రీ కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానం నందు పల్లకి నిర్వాహకుడు, సేవకుడు అంబరీష్ మరియు వారి మిత్రబ ృందం నిర్వహణలో ఏర్పాటుచేసిన పల్లకి చతుర్ధ వార్షికోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు వాసవి సేవాదళ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్ గారు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆలయం ఈవో, మరియు సేవకులు మేళ తాలాలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకుల వేద మంత్రాలతో పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.ఈ కార్యక్రమం లో అరవేటి వాసు, విజయ్,ఉపేంద్ర, రమేష్, కామిని మల్లిఖార్జున, పల్లె సుబ్బయ్య, ఇసుక చాంద్ , సుధాకర్, పాల్గొన్నారు

# 8 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.





## కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 243 మంది అభ్యర్దులు ఎంపిక.

కర్నూలు పల్లె వెలుగు ....పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ూూూ% రెండవ బెటాలియన్ లో 8 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 600 మంది అభ్యర్థులను పిలిచారు. 323 మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 270 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

100 మీటర్ల పరుగు పరీక్షలో 152 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

లాంగ్ జంప్ లో 240 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 8 వ రోజు 243 మంది అభ్యర్దులు అర్హత సాధించారు.ఏదైనా సమస్యల పై , ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు జనవరి 28 వ తేదీన హాజరు కాగలరని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# వివో ఏ ఆత్మహత్యాయత్నానికి కారకులైన అధికారుల పై చర్యలుతీసుకోవాలి-సిఐటియు.

బేతంచెర్ల జనవరి 17 పల్లె వెలుగు వివోఏ లక్ష్మీదేవి ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారినివెంటనే అరెస్ట్ చేయాలని, బేతంచెర్ల మండల వివో ఏ ల సంఘం ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం దగ్గర నుండి తహసిల్దారు కార్యాలయం వరకు వివోఏ లు ర్యాలీగా వెల్లి తహ శీల్ ల్దార్ కార్యాలయం దగ్గర వివో ఏ మండల కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.తాసిల్దార్ కార్యాలయం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెల్లి అక్కడ కూడా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వైబి వెంకటేశ్వర్లు డివైఎఫ్ఐ నాయకులు మధు శేఖర్ లు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, చిరు ఉద్యోగులైన వివో ఏ లను తొలగించి, అధికార పార్టీకి చెందిన వారిని నియమించాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని వారు అన్నారు. అధికారులు ఎటువంటి తీర్మానం లేకుండా దొంగ సంతకాలతో తీర్మానం తీసుకొని వచ్చి,పాతవారిని తొలగిస్తున్నారని వారు అన్నారు. ఆర్ ఎస్.రంగాపురం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి విఓఏ గా తనకు తెలియకుండా,గ్రామసభ నిర్వహించకుండా, దొంగ సంతకాలతో పెట్టి ఆమె పేరును ఆన్లైన్లో తొలగించారని,వాటికి కారణం ఏపిఎం, సిసి లే అని వారన్నారు. ఈవిషయంపై మనస్థాపానికి గురైన లక్ష్మీదేవి, ఆత్మహత్యానికి పాల్పడిందని వీటికి కారణం ఏపీఎం,సీసీల ఒత్తిడి మేరకే జరిగిందని, వీటికి కారకులైన ఏపీఎం,సీసీని సస్పెండ్ చేసి, అరెస్ట్ చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో దశలవారీగా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు, మరియు ఈవో ఆర్ డి, ఏవో లకు సిఐటియు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివోఏ లు మరియు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్







**ఉపాధి హామీ పనుల కల్పనలో అలసత్వం ఉండకూడదు**

**వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి**

**రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను జనవరి చివరి నాటికి పరిష్కరించాలి**

**ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే ను వేగవంతం చేయండి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, పల్లె వెలుగు ....ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాలను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..

శుక్రవారం కలెక్టరేట్ నుండి స్వఛ్ దివస్, హౌసింగ్,రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్, ఉపాధి హామీ తదితర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు..ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 18వ తేదీ మూడవ శనివారం స్వఛ్ దివస్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు కడప జిల్లా మైదుకూరులో ప్రారంభిస్తున్నారన్నారు.... స్వఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ఒక థీమ్ తో మూడవ శనివారం పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జనవరి మాసంలో "న్యూ ఇయర్ – క్లీన్ స్టార్ట్" అన్న థీమ్ తో స్వఛ్ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు.. ప్రతి గ్రామంలో బహిరంగ ప్రదేశాలయిన బస్ స్టాప్ లు, మార్కెట్ యార్డ్ లు, చెత్త ఎక్కువగా ఉన్న ప్రదేశాలు, డ్రెయిన్స్ ను శుభ్రం చేయడం, పబ్లిక్ టాయిలెట్స్ ను శానిటైజ్ చేయడం, పిచ్చి మొక్కలను తీసి వేయడం వంటి శుభ్రపరిచే కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమం ద్వారా మున్సిపాలిటీ, పంచాయతీల్లో ఉన్న పెద్ద చెత్త కుప్పలను తొలగించి వాటిని చెత్త సంపద తయారీ కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఓపిఆర్డి, ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రటరీ లను ఆదేశించారు.... పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీలు నిర్వహించాలని, క్యాంపెయిన్ మోడ్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

స్వఛ్ దివస్ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎన్జీఓలు, పాఠశాల, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనేలా ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయాల పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఫిబ్రవరి మాసంలో "సోర్స్ – రిసోర్స్" అనే థీమ్ తో స్వఛ్ దివస్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలకు పనులు కల్పించడం లో అలసత్వం ఉండకూడదన్నారు.. మంత్రాలయం, గూడూరు, గోనెగండ్ల, కోసిగి మండలాలలో కూలీలు వలసలకు వెళుతున్నారనే వ్యతిరేక కథనాలు పత్రికల్లో వస్తున్నాయని, సంబంధించిన గ్రామాలను సందర్శించారా? పనులు కల్పిస్తున్నప్పటికీ కూలీలు వలసలకు వెళ్తున్నారా? పనులు కల్పించకపోవడం వల్ల వారు వలసలకు వెళుతున్నారా? సంబంధింత గ్రామాల్లో ఎన్ని సెల్ఫ్ ఆఫ్ వర్క్ లను కేటాయించారు? అన్న వివరాల ను కలెక్టర్ ఎంపిడిఓ లను అడిగి తెలుసుకున్నారు... పత్రికల్లో కూలీలు వలసలకు వెళ్తున్నారని వార్తలు వచ్చినప్పుడు, వెంటనే స్పందించి సంబంధిత గ్రామాలను సందర్శించి, వలసలను వెళ్లవద్దని, ఉపాధి పనులను కల్పిస్తామని భరోసా కల్పించాలని, గ్రామాల్లో ఈ విధమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రతి గ్రామ పంచాయతీలో పనులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.. పెండింగ్ లో ఉన్న గోకులం లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు..

ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించి అంగన్వాడీ కేంద్రాల్లో పెండింగ్ లో ఉన్న టాయిలెట్ నిర్మాణాలు, త్రాగు నీటి వసతుల కల్పన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. ప్రధానంగా యాస్పిరేషనల్ బ్లాక్ ల లో పెండింగ్ ఉన్న పనులను ముందుగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..

రానున్న వేసవి లో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు వీలుగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.. గ్రామాల వారీగా మరమ్మత్తులకు అవసరమైన నిధులు, ట్రాన్స్పోర్టేషన్ ద్వారా ఏ గ్రామాలకు నీరు అందిస్తున్నామన్న పూర్తి వివరాలతో యాక్షన్ ప్లాన్ అందచేయాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు.. ఈ అంశంపై సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ కి సంబంధించి రీ సర్వే జరిగిన గ్రామ సభలో వచ్చిన అర్జీలలో కేవలం 60 శాతం అర్జీలు మాత్రమే పరిష్కరమయ్యాయని కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు.... పెద్ద కడుబూరు మండలంలో ఎక్కువ అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, మండల సర్వేయర్ మెటర్నిటీ లీవ్ లో ఉన్నపుడు ఆ స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎందుకు చేయలేదని కలెక్టర్ ఏడి సర్వే , పెద్ద కడుబూరు తహసిల్దార్ లను ప్రశ్నించారు. వారం లోపు పెండింగ్ లో ఉన్న అర్జీలను డిస్పోస్ చేయాలని కలెక్టర్ పెద్ద కడుబూరు తహసిల్దార్ ను ఆదేశించారు.. అదే విధంగా అర్జీల వివరాలను తీసుకొని రావాలని కలెక్టర్ పెద్ద కడుబూరు తహసిల్దార్ ను ఆదేశించారు..అలాగే కౌతాళం లో కూడా ఎక్కువ పెండింగ్ లో ఉన్నాయని, ఆ వివరాలను కూడా తీసుకుని రావాలని కలెక్టర్ కౌతాళం తహసిల్దార్ ను కూడా ఆదేశించారు.. మంత్రాలయం, హొళగుంద, కర్నూలు రూరల్ , ఓర్వకల్లు, వెల్దుర్తి , ఆస్పరి, దేవనకొండ, హాళహర్వి , నందవరం, ఎమ్మిగనూరు, సి.బెలగల్ మండలాల్లో కూడా పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండల తహసీల్దారులను ఆదేశించారు.. హౌసింగ్ కు సంబంధించి జిల్లా రాష్ట్రంలో 8వ స్థానంలో ఉందన్నారు.. ఇళ్ల నిర్మాణాలలో కొన్ని మండలాల్లో పురోగతి బాగుందని, కొన్ని మండలాల్లో మరింత ప్రగతిని సాధించాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు..ఆలూరు, హాలహర్వి, ఆదోని, ఆదోని అర్బన్, గోనెగండ్ల, హొళగుంద మండలాల్లో కేవలం 40 శాతం పురోగతి మాత్రమే సాధించారని, చిప్పగిరి, మంత్రాలయం, నందవరం, పత్తికొండ మండలాల్లో కూడా 50 శాతం పురోగతి మాత్రమే సాధించారని, అయా మండలాల ఎంపిడిఓలు ప్రత్యేక ద ృష్టి సారించి పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు...అలాగే ఆప్షన్-3 కింద చేపడుతున్న ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి పురోగతిలో వెనుకబడిన మండలాల్లో నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ సిసి రోడ్ల నిర్మాణాలకు సంబంధించి గోనెగండ్ల, ఓర్వకల్లు, చిప్పగిరి, హాలహర్వి, ఎమ్మిగనూరు మండలాల్లో సిసి రోడ్లు నిర్దేశించిన సమయానికి 100 శాతం పూర్తి చేశారని, ఆయా సదరు మండలాల అధికారులను కలెక్టర్ అభినందించారు. మిగతా మండలాలకు సంబంధించి ఎంపిడిఓలు, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు సమన్వయంతో పని చేసి వారంలోపు రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. రానున్న రోజుల్లో మిగతా పనులకు సంబంధించి కూడా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, వాటిని కూడా మార్చిలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే ప్రారంభించి నెల రోజులైనప్పటికీ పురోగతి లో చాలా వెనుకబడి ఉన్నామని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ అంశంపై మండల స్పెషల్ అధికారులు ప్రత్యేక ద ృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు...క్యాస్ట్ సర్వే కు సంబంధించి షెడ్యూల్ ప్రకారం జనవరి 20వ తేది లోపు వచ్చిన అర్జీలను పరిష్కరించి సచివాలయాలలో లిస్ట్ పబ్లిష్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. గోనెగండ్ల, కర్నూల్ అర్బన్, ఆదోని, తుగ్గలి, పత్తికొండ, ఆస్పరిలో పెండింగ్ ఉన్నాయని, వీటిని ఆన్లైన్ లో నమోదు చేసి, త్వరితగతిన పరిష్కరించి, లిస్ట్ పబ్లిష్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామ సచివాలయ సర్వీసులకు సంబంధించి మిస్సింగ్ సిటిజన్స్ కి సంబంధించి కౌతాళం, కోసిగి, కర్నూలు (అర్బన్), ఆదోని, ఆదోని (రూరల్) మండలాల్లో ఎక్కువ శాతం పెండింగ్ లో ఉందని, డ్రైవ్ మోడ్ లో వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. రైస్ కార్డ్స్, జియో కోఆర్డినేట్స్, పంచాయతీ అసెట్స్ క్యాప్చర్ తదితర అన్ని అంశాల్లో పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు . వీడియో కానారేన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



# దేశ బాషలందు తెలుగు లెస్స అన్న ఆంధ్ర భోజుడు.



వెలుగోడు జనవరి 17 పల్లె వెలుగు

దేశ బాష లందు తెలుగు లెస్స అని ఆనాడే తెలుగు పై మక్కువ చూపిన ఆంధ్ర బోజుడు , యదుకుల భూషణుడు , విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీక ృష? దేవరాయలు అని యాదవ సంఘము నాయకులు అన్నారు. శ్రీక ృష? దేవరాయలు 554 జయంతి ని అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో వెలుగోడు లోని సంఘము కార్యాలయం లో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు రఘు రాముడు యాదవ్ మాట్లాడుతూ శ్రీక ృష?దేవరాయల తండ్రి, తాత, ముత్తాతలు యాదవులు మహా భారతంలో, వరాహ పురాణంలో యదు వంశం వారమని అని చెప్పుకున్నారు. శ్రీక ృష?దేవరాయలు వారి కాలంలో మహామంత్రి తిమ్మరసు ద్వారా వేయించిన కహల్లి గ్రామ శాసనంలో యాదవ కులంలో సూర్యుడు లాంటి వాడు అని వేయించారు. శ్రీక ృష?దేవరాయలు వారి తమ్ముడు అచ్యుతదేవరాయులు తాత ముత్తాతలు యాదవులని మా ముత్తాత తిమ్మరాజు యాదవ కులంలో పుట్టిన గొప్పవారని యదు కుల తిలకా అని గయలో శాసనం వేయించారు. శ్రీక ృష?దేవరాయలు వారి కాలంలో తన సొంత కవి తిమ్మన గారు ద్వాపర యుగంలో ఆనాడు శ్రీక ృష? పరమాత్మ యాదవ్ వంశంలో పుట్టాడు. ఆ శ్రీక ృష? పరమాత్మ శ్రీక ృష?దేవరాయలుగా నేడు కలియుగంలో యాదవ వంశంలో పుట్టాడు. అని స్పష్టంగా తన పారిజాతపహరణం లో రాశారు. ఎందరో కవులు శ్రీక ృష?దేవరాయలను యాదవ కులం లో పుట్టారని వ్రాసారు. చరిత్రలో ఎందరో గొప్ప చరిత్రకారులు సైతం విజయనగర సామ్రాజ్యం యాదవ రాజులది. అసలు విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించింది హరిహర రాయలు, బుక్కరాయలు. వీరు యాదవ రాజులు అని తెలిపారు..

భారత దేశ ప్రభుత్వ పురావస్తు శాఖ వారి చాలా ఆధారాలలో విజయనగర సామ్రాజ్యం యాదవ రాజులది అని, హరిహర రాయలు, బుక్కరాయలు ప్రౌఢ దేవరాయలు శ్రీక ృష?దేవరాయలు అచ్చుతదేవరాయులు ఇలా అందరూ యాదవ రాజులని స్పష్టంగా రాశారు. ఈ చరిత్ర ను కొందరు వక్రీకరణ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ నాగేశ్వర రావు యాదవ్ , ఎల్లయ్య యాదవ్ , కే.సి. స్వామి యాదవ్, నాగేష్ యాదవ్ , లోకేష్ యాదవ్ , ఈశ్వరయ్య యాదవ్, రాఘవేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ కీలక నిర్ణయం.. అలాంటి వారికి పింఛన్లు కట్..!




నంద్యాల రూరల్, జనవరి 17 పల్లె వెలుగు కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పింఛన్లు 4 వేల రూపాయల దాకా పెంచాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆ హామీ మేరకే పెంచిన మొత్తాన్ని పెన్షన్ లా ఇస్తున్నారు. ఐతే కొత్త పెన్షన్ ఇస్తే మాత్రం ఇప్పుడున్న వారిలో చాలామందిపై అనర్హత వేటు వేస్తున్నట్టు తెలుస్తుంది. ఐతే అనర్హత ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వం వారి నుంచి కొందరిని తొలగిస్తున్నారు. పెన్షన్ విషయంలో వైకల్య శాతాన్ని గుర్తించేలా ప్రత్యేక చెకింగ్ విధానం చేస్తునారు. వైద్యుల బ ృందం కూడా ఏర్పాటు చేసి పెన్షన్స్ ని ఇస్తున్నారు.

**బోగస్ పెన్షన్ ఉన్న వారిని..**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వికలాంగుల పెన్షన్ సంబంధించి భారీగా అనర్హత ఉన్న వారు ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి. ఐతే దీనిపై ఫిర్యాదులు కూడా ఉన్నాయి. పైలెట్ ప్రాజెక్ట్ గా సచివాలయాల్లో ప్రత్యేక సర్వేని ఏర్పాటు చేశారు. బోగస్ పెన్షన్ వెలుగులోకి రావడంతో వైద్య బ ృందాలను రంగంలోకి దించారు.

అప్పట్లో వైసీపీ నేతల ఒత్తిడితో కొందరు వైద్యులు అలా వైకల్య సర్టిఫికెట్ ఇచ్చారని తెలుస్తుంది. అందుకే బోగస్ పెన్షన్ ఉన్న వారిని తీసేస్తున్నారు. ఐతే పక్షవాతంతో బాధపడుతున్న వారికి పదివేలు వారు కూడా బోగస్ పెన్షన్ వైకల్య సర్టిఫికెట్ ఉన్న వారిపై త్వరలోనే ఫుల్ క్లారిటీ వచ్చేలా ఉంది.

# అప్రజాస్వామ్యబద్ధంగా దౌర్జన్యంగా విజయ డైయిరీ ఎన్నికలు ప్రక్రియను టీడీపీ వర్గీయులు అడ్డుకోవడం సరికాదు



**-వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**

**టీడీపీ వర్గీయుల దౌర్జన్యం..వాయిదా పడ్డ ఎన్నికల ప్రక్రియ**

**చేతులెత్తేసిన పోలీసులు...**

**పథకం ప్రకారం ఎన్నికలను వాయిదా వేయించారు**

**ఎన్నికల వాయిదా వేయడంలో వెనుక ఎవరి హస్తం ఉంది**

**టీడీపీ హయాంలో పాల డైయిరీలు ఒక్కొక్కటిగా మూత పడుతున్నాయి**

నంద్యాల బ్యూరో . జనవరి 17 పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా సహకార పాల్ప ఉత్తత్తి సంస్థ డైరెక్టర్ల ఎన్నికల ప్రక్రియను అధికార టీడీపీ వారు పెద్ద ఎత్తున అప్రజాస్వామ్యంగా దౌర్జన్యంగా నామినేషన్లను వేయకుండా అడ్డుకోవడం సరికాదని నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల విజయపాల డైయిరీకి సంబంధించి ఖాళీగా ఉన్న మూడు డైరెక్టర్ల పదవులకు ఎన్నికలను నిర్వహించేందుకు నామినేషన్లను కోరడం జరిగింది. ఈ నేపథ్యంలో నామినేషన్లను వేసేందుకు వచ్చిన పాల సొసైటీ అధ్యక్షులను టీడీపీ వర్గీయులు అడ్డుకోవడం జరిగింది. పోలీసులు ఈ పరిస్థితిని నియంత్రించలేమని ఎన్నికల అధికారి పాల డైయిరీ మేనేజింగ్ డైరెక్టర్ కు తెలియజేయడంతో ఎండీ ఈ ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. అనంతరం ఎన్నికల వాయిదాపై మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, రామిరెడ్డి, గంగుల ప్రభాకర్రెడ్డి, విజయ్ సింహ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి, స్థానిక ఉదయానందా రెసిడెన్సి నందు మీడియా సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించారు. పథకం ప్రకారమే ఎన్నికలను వాయిదా వేశారని దీని వెనుక ఎవరి హస్తం ఉందో తెల్సాల్సిన బాధ్యత పోలీసులకు ఉందన్నారు. ఈ సందఠరేగా నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ... అప్రజాస్వామికంగా ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం కాదని అన్నారు. ఖాళీగా ఉన్న డైరెక్టర్లకు సంబంధించి ఎన్నిలు నిర్వహించేందుకు కోఆపరేటివ్ సొసైటీ అధికారులు, జిల్లా కలెక్టర్ మరియు హైకోర్టు మార్గనిర్దేశంతో ఎన్నికలనుజరిపేందుకు సంబంధింత అధికారులు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, అయితే ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ముందస్తుగా పోలీసులు గట్టి చర్యలు చేపట్టాల్సిందన్నారు. ఎన్నికలను అడ్డుకొనేందుకు టీడీపీ వర్గీయులు పాల ఉత్పత్తి కర్మాగారం కార్యాలయం ఎదుట దౌర్జన్యం చేసి నామినేషన్లను వేయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. ఇలా దౌర్జన్యాలకు దిగి అడ్డుకోవడం చూస్తే ఎన్నికలకు విలువ లేకుండా పోతుందన్నారు.

మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... భూమా విఖ్యాత రెడ్డి కోటి 30 లక్షల రూపాయలను లోన్ గా తీసుకొని తిరిగి చెల్లించని పక్షంలో వారి డైరెక్టర్ పదవికి అనర్హుడిగా ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే పాల ఉత్పత్తి సంస్థలో డైరెక్టర్ గా ఉంటూ పాల కార్మాగారాన్ని ఏర్పాటు చేసి వ్యాపారం చేయడం కోఆపరేటివ్ సొసైటీ మాక్స్ చట్టానికి వ్యతిరేకం కాబట్టి రెండు కారణాలతో అనర్హుడిగా ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే ఖాళీగా ఉన్న మూడు డైరెక్టర్ల స్థానాలకు ఎన్నికలను జరిపించేందుకు అధికారులు చేసిన ప్రక్రియను అడ్డుకోవడం మంచిదికాదన్నారు. ఎన్నికలు జరగకుండా హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతాయని ఆశించామని అయితే అందుకు విరుద్ధంగా పోలీసులే శాంతిబద్రతల సమస్య ఉందని తాము ఈ దౌర్జన్యాన్ని అదుపు చేయలేమని చేతులెత్తి ఎన్నికలను వాయిదా వేయించడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా జరగాల్సిన ఎన్నికలు వాయిదా వేయడంలో ఎవరి హస్తం ఉందన్నది పోలీసులే తేల్చాల్సి ఉందన్నారు. నాడు డైయిరీ చైర్మన్ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగాయని నాడు అధికారంలో ఉన్న వైసీపీ వారు ఎటువంటి దౌర్జన్యాలు చేయలేదని గుర్తు చేశారు. ఖాళీగా ఉన్న డైరెక్టర్ల పదవులకు ఎన్నికలు జరిగించాలను కుంటున్నారో లేదా పాల ఉత్పత్తి కర్మాగారాన్ని ఏకంగా మూసి వేయాలన్న కుట్రలు పన్నుతున్నారో తెలియాలన్నారు. టీడీపీ అధికారంలో డెయిరీలు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయని దీని వెనుక ఎవరి హస్తం ఉందన్నారు. పార్టీలకు అతీతంగా పాల సొసైటీ అధ్యక్షులు నామినేషన్లు వేయవచ్చని అడ్డుకోవడం సరికాదన్నారు. వాయిదా వేసిన ఎన్నికలను సజావుగా ప్రశాంత వాతావరణంలో అధికారులు, పోలీసులు జరిపించాలని కోరారు

# ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్

**ఈనెల 18న జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా స్వఛాంధ్ర - స్వఛదివాస్ కార్యక్రమాల నిర్వహణ**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి**



నంద్యాల ప్రతినిధి. జనవరి 17 . పల్లె వెలుగు :పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీన జిల్లా వ్యాప్తంగా స్వఛ్ ఆంధ్ర స్వఛ్ - దివాస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. ప్రతి నెల మూడో శనివారం స్వఛ్ ఆంధ్ర - స్వఛ్ దివస్ కార్యక్రమాలను అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామా పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్త ృతంగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న స్వఛ్ఆంధ్ర స్వఛ్దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంకితభావంతో భాగ్యస్వాములు కావాలన్నారు. ప్రధానంగా పర్యావరణాన్ని పరిరక్షించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను ఆహ్వానించే రీతిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచడం, పిల్లలు, భవిష్యత్తు తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 18వ తేదీన పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను భాగస్వాములను చేస్తూ నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి భారీ ర్యాలీని ప్రారంభించడంతో పాటు ఆర్టీసీ బస్టాండ్ లో స్వఛతే కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి చెత్తాచెదారం తొలగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.లి

స్వఛ్ ఆంధ్ర - స్వఛ్ దివస్ కార్యక్రమానికి సంబంధించి ప్రతి శాఖకు ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు. పరిశుభ్రత నెలకొల్పే అంశాలను పరిగణలోకి తీసుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు బహుమతులు ప్రధానం చేస్తామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా సంబంధిత ఉత్తమ అంశాలను డాక్యుమెంటేషన్ చేయడంతో పాటు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ నివేదికలు పంపుతామన్నారు. అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి రోడ్లు, చెత్తకుప్పలు, బోరుబావులు, కుంటలు, చెరువులు, కాలువలు లోని వ్యర్థ పదార్థాలను తొలగించడంతోపాటు మెగా శుభ్రత డ్రైవ్ లు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. స్వఛ్ ఆంధ్ర %--% స్వఛ్ దివాస్ కార్యక్రమ అమలుపై ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీ, గ్రామస్థాయి సిబ్బంది అందరూ ప్రత్యేక ద ృష్టి సారించి విజయవంతం చేయాలని సూచించారు.

# వడ్డే ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలి

**-ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్**



నంద్యాల ప్రతినిధి. జనవరి 17 పల్లె వెలుగు ):నంద్యాల జిల్లాలో వడ్డే ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని ఈరోజు శుక్రవారం నాడు ఉదయం 11:30 గంటలకు జిల్లా వడ్డెర సంఘం కార్యాలయంలో వడ్డెర్ల ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి అధ్యక్షతన రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ నిర్వహించారు ఈ సమావేశంలో అఖిలభారత వడ్డెర సామాజిక సంఘం శిల్పి సుబ్బరాయుడు బిజెపి పట్టణ కార్యదర్శి వడ్డే చెల్లా మధు రాష్ట్ర కార్యదర్శి వడ్డే గోపాలు వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు బ్రిటిష్ వారిపై ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక ఉద్యమా లు నడిపినందుకే వడ్డే ఓబన్న జనవరి 11వ తేదీ ప్రభుత్వం గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా ఒక జీవో అమలు చేయడం సంతోషించ విషయమని అన్నారు త్వరలోనే జిల్లా వ్యాప్తంగా అందరూ కుల సంఘం నాయకులు ఏకమై ఇప్పటి ఇప్పటికైనా గాని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఐక్యమత్యంగా ఉండి ఉంటే మన సమస్యలు ఏమైనా గాని మన హక్కులు గాని సాధించుకోగలమని అన్నారు మన డిమాండ్లను ఏమేమి ఉన్నాయో కేంద్రానికి గాని రాష్ట్రానికి గాని పంపించడానికి అందరు ముందుకు రావాలని అన్నారు .ఈ సమావేశంలో బేతంచెర్ల వడ్డెర సంఘం నాయకుడు ఆలకుంట్ల మధు పట్టణ కార్యదర్శి వడ్డే ఉసేని సుబ్బరాయుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనను పరిశీలించిన జిల్లా కలెక్టర్..!





**కడప చీఫ్ బ్యూరో, జనవరి 17 : పల్లె వెలుగు** స్వఛ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా.. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరులో పర్యటించనున్న నేపథ్యంలో.. శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పర్యటనా ఏర్పాట్లను పరిశీలించారు.

మైదుకూరు కోర్టు సముదాయం సమీపంలోని హెలిప్యాడ్, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగే.. ఫంక్షన్ హాలు, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా.. స్వఛ్ఛ్ మైదుకూరులో పారిశుధ్యంపై ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలు, నేషనల్ గ్రీన్ కార్ప్స్ తో ర్యాలీ నిర్వహించె నలుగురోడ్ల కూడలి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ముఖ్యమంత్రి సభ, గ్యాలరీ, స్టాళ్లు ఏర్పటు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట.. తెదేపా రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, ముఖ్యమంత్రి పర్యటనల కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ (మాజీ శాసనసభ్యులు), ఏఎస్పీ కె. ప్రకాష్ బాబు, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, బద్వేలు, జమ్మలమడుగు ఆర్డీవోలు చంద్ర మోహన్, సాయిశ్రీ, కేఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, జిల్లా అధికార యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.





# 2,600 అక్షరాలతో ఎన్టీఆర్ చిత్రం.

### "ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి "అనే నినాదాలతో అన్న చిత్రం




**నంద్యాల ప్రతినిధి. జనవరి 17 . పల్లె వెలుగు** :నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ ఎన్టీఆర్ గారి వర్ధంతి పురస్కరించుకొని 3 డ్రాయింగ్ షీట్ పై మైక్రో పెన్నుతో ఎటువంటి గీతలు లేకుండా "ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి "అనే నినాదాలతో రెండు వేల ఆరు వందల అక్షరాలతో అన్న గారి చిత్రాన్ని వేసి చిత్ర నివాళులు అర్పిచారు. ఈ చిత్రం వేయడానికి 3 గంటల సమయం పట్టిందన్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ అన్న గారు అంటే నాకెంతో అభిమానం. విశ్వ విఖ్యాత నట సార్వ భౌముడు అనేక పౌరణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వై విధ్యమైన పాత్రలెన్నో పోషించి మెప్పించడమే కాకుండా రాముడు, క ృషు?డు వంటి పౌరణిక పాత్రలతో తెలుగు వారి హ ృదయాల్లో శాశ్వతంగా, ఆరాధ్య దేవునిగా నిలిచిపోయారు. భారతదేశం గర్వించ దగ్గ నటులు, చలన చిత్ర దర్శకులు, నిర్మాత, చలన చిత్ర సంపాదకులు, స్క్రీన్ రైటర్, నీతి గల రాజకీయ నాయకులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉండి ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టిన మహా నీయులు, మరుపురాని మహానుభావులు, కారణజన్ములు. అన్ని అర్హతలు వున్నా ఎన్టీఆర్ గారికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటిస్తే భారత దేశానికే గర్వ కారణం. ఎన్టీఆర్ గారికి భారతరత్న ఇస్తేనే సముచిత గౌరవం. అందుకే "ఎన్టీఆర్ భారతరత్న ఇవ్వాలి "నినాదాలతో ఈ చిత్రం వేసానని కోటేష్ తెలిపారు.


# ఖాళీ స్థలం కనపడిందా వేసేయి పాగా

### -మొద్దు నిద్ర పోతున్న రెవిన్యూ అధికారులు

### -సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్




**నంద్యాల బ్యూరో. జనవరి 17 . పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లా అయిన తర్వాత భూ కబ్జాలు ఎక్కువైయ్యాయని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు నంద్యాల పట్టణంలో నందమూరినగర్, వైస్ నగర్ లలో కొందరు వ్యక్తులు నాలుగు బ్యాచ్ లుగా తయారై కాలి స్థలం కనబడితే చాలు దొంగ పట్టాలు స ృష్టించి అక్కడ రేకుల షెడ్ వేసి అసలైన వారు తమ పట్టాలు తీసుకొని రెవిన్యూ పోలీస్ డిపార్ట్ మెంటులను ఆశ్రయిస్తే కబ్జాదారులు మాత్రం ఏ పార్టీ అధికారం లో ఉంటే ఆ పార్టీ నాయకుల పేర్లు చెప్పి సామాన్య ప్రజలను సెటిల్మెంట్ పేరుతో మేము రేకుల షెడ్లు వేశాం మాకు ఇంత్త ఖర్చు అయిందని అసలు పట్టాధారులను బెదిరించి డబ్బులు దండుకుంటున్నారని వారు ఆరోపించారు మొన్న నందమూరి నగర్, వైస్ నగర్, నిన్న పట్టణం లోని నాగులకుంట రోడ్డు లోని రావిమాను స్థలం నిన్న నూనేపల్లి కేసీకెనాల్ స్థలం ఇంత జరుగుతున్న రెవిన్యూ అధికారులలో చలనం లేదు ఎందుకు రాజకీయ నాయకులకు భూ కబ్జా దారులకు "దోచుకో-దాచుకో" అన్న చందంగా వారికి సహకరిస్తున్నారా అని వారు సూటిగా ప్రశ్నించారు .దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్లు ప్రభుత్వ పోరంబోకు స్థలాలు అప్పనంగా అప్పజేప్పుతున్నారు పేదవాడు స్థలం లేక ఎక్కడైనా జానేడు స్థలం లో పాకలు వేస్తె ఎక్కడ లేని చట్టాలను తీసుకొచ్చే అధికారులు ఇలాంటి వారికి చట్టాలు వర్తించవా వారికి మాత్రం చట్టం చుట్టామా అని వారు సూటిగా అధికారులను నాయకులను ప్రశ్నించారు.నంద్యాల జిల్లాలో భూ కబ్జాలకు అడ్డుకట్ట వేయ్యాలి ఇకనైనా రెవిన్యూ అధికారులు మొద్దు నిద్ర వీడి భూ కబ్జాలకు పాల్పాడే వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు ఇకనైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జిల్లాలోని భూ కబ్జా దారులపై కోరడ ఘులిపించాలని వారు కోరారు.


ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, రెవిన్యూ శాఖ
భూమి రికార్డుల వివరములు
పట్టాదారుని అడంగలు
మండలం పేరు :
విస్తీర్ణం యూనిట్లు :

| పూర్తి విస్తీర్ణం (3) | సాగుకు పనికి రాని విస్తీర్ణం (4) | సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం (5) | భూమి స్వభావం (6) | శిస్తు (రూ.) (7) | భూమి వివరణ (8) | జలాధారము (9) | ఆయకట్టు విస్తీర్ణం (10) | ఖాతా నెంబరు (11) | పట్టాదారు పేరు (తండ్రి/ భర్త పేరు) (12) | అనుభవ దారు పేరు (తండ్రి/ భర్త పేరు) (13) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 0.4500 | 0.4500 | 0.0000 | పోరంబోకు | 0.00 | unknown | unknown | 0.0000 | 20000509 | కాలువ (కాలువ) | కాలువ (కాలువ) |



# శానిటేషన్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

### కనీస వేతనం 26,000 ఇవ్వాలి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 17 పల్లె వెలుగు** :నంద్యాల ప్రభుత్వాసుపత్రి లో పనిచేసే శానిటేషన్ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనం వెంటనే ఇవ్వాలని వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఏపీ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందరరేగా సిఐటియు జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు టి, మద్దులు సీఐటీయూ కార్యదర్శి వి, బాల వెంకట్ ఏపీ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని వారికి కనీస వేతనం 26 వేల వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ ఏ నెల మెసేజ్లు ఆ నెలలోనే ఇవ్వాలని కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలనికోరారు.టెండర్లు మారుతున్న సమయంలో ప్రతినెల కచ్చితంగా వేతనం ఇచ్చేలాగా ఎంవోయూలో పొందుపరచాలని అన్నారు. అలాగే పనికి తగ్గట్టు కార్మికులను పెంచాలని అన్నారు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని లేకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఉద ృతం చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మహేష్, చెన్నయ్య, గురు స్వామి చెన్నమ్మ, నాగలక్ష్మి, లక్ష్మి పి నాగలక్ష్మి, హరిప్రియ తో పాటు 50 మంది శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు

# స్వచ్ఛంద సేవకుడు బిజ్జల నగేష్ కు గౌరవ డాక్టరేట్ పురస్కారం....

**ఆళ్లగడ్డ, ప్రతినిధి జనవరి 17 పల్లె వెలుగు** ఆళ్లగడ్డకు చెందిన అమ్మ సేవా సమితి వ్యవస్థాపకుడు సమాజ సేవకుడు బిజ్జల నగేష్ గౌరవ డాక్టరేట్ అందుకున్న సందరరేగా అవోపా సంఘం జిల్లా నాయకుడు ఆళ్లగడ్డ సాయి ప్రణీత హాస్పిటల్ డాక్టర్ ఏ.వి రామసుబ్రహ్మణ్యం శుక్రవారం నగేష్ ను అభినందించి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందరరేగా డాక్టర్ రామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నాగేష్ గత నాలుగు సంవత్సరాలుగా ఆళ్లగడ్డ ప్రాంతంలో చేస్తున్న సేవలను కొనియాడారు. అనాధ శవాలకు అంత్యక్రియలతో పాటు, మూగజీవాలకు నీరు, పండ్లను అందించడం, అనాధ వ ృద్ధులకు ఆహారం అందించడం, తన ఆటోలో గరిణే స్త్రీలు బాలింతలకు ఉచిత ప్రయాణం తదితర ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన సహారా చారిటబుల్ సంస్థ వారు బిజ్జల నగేష్ చేస్తున్న సేవలను గుర్తించి సంక్రాంతి పండుగ సందరరేగా ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇవ్వడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ సందరరేగా ఆయనను సత్కరించే అద ృష్టం తనకు దక్కడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా నాయకులు జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ ను విజయవంతం చేయండి.



### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 17 పల్లె వెలుగు** తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛాంద్ర - స్వచ్ఛ దివస్ ను విజయవంతం చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్వచ్ఛాంద్ర - స్వచ్ దివస్ కార్యక్రమం నిర్వహణపై శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేకమైన పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. స్వచ్ఛాంద్ర - స్వచ్ దివస్ కార్యక్రమం లో భాగంగా ఏప్రిల్ 2025 లోపు ఇంటింటి చెత్త సేకరణ 100 శాతం నిర్వహించేలా చేయడం, అక్టోబర్ 2025 లోపు చెత్తకుప్పలు లేకుండా చేయాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. నూతన సంవత్సరంలో క్లీన్ స్టార్ట్ అనే థీమ్ మన ఇల్లు, మన ఆఫీసు, సచివాలయాలు, బస్టాండ్లు, పరిసరాల పరిశుభ్రత పాటించడం చేయాలని అన్నారు. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయం, సచివాలయాలు, ప్రకాశం పార్క్, శెట్టిపల్లి తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అన్నారు. మూడవ శనివారం ప్రకాశం పార్కులో పరిశుభ్రత పనులు చేసి, మానవహారం ఏర్పాటు చేస్తామని, శెట్టిపల్లి లో పెద్ద చెత్తకుప్పను తొలగించి చెట్లు నాటే కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ఆటోలు సక్రమంగా రావడం లేదని, మురుగు కాలువలు శుభ్రం చేయించాలని ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ నెలాఖరులోపు అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరుగా తమ సిబ్బందికి ఇవ్వాలని, కాలువల్లో వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, తదితరులు ఉన్నారు.



## మధ్యాహ్నం కూడా వెలుగుతూనే ఉన్న వీధి లైట్లు

### ప్రజా ధనం వృధా అవుతుందని పలువురి ఆవేదన
### సమయానుసారంగా వీధి లైట్లు వెలిగేలా చూడాలని
### అధికారులను కోరుతున్న ప్రజలు



**రుద్రవరం ప్రతినిధి జనవరి 17 పల్లె వెలుగు** రుద్రవరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో మధ్యాహ్నం కూడా వీధి లైట్లు వెలుగుతూ దర్శనం ఇస్తున్నాయి. స్థానిక ప్రజల కథనం ప్రకారం వీధి లైట్లు వెలిగించడం అర్పేయడంలో సమయ పాలన పాటించాలని, నెలలో 5 నుండి 6 సార్లు రోజంతా వెలుగుతూనే దర్శనం ఇస్తున్నాయని తెలిపారు. పగలు లైట్లు వెలగడం వల్ల కరెంట్ వ ృధా అవుతుందని, ప్రజా ధనం వ ృధా చేస్తున్నారని వాపోతున్నారు. మరి కొన్ని సందరాలేలో అసలు రాత్రి సమయంలో లైట్లు వెలగవని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పునరావ ృతం కాకుండా చూడాలని కోరుతున్నారు



## నిబంధనలు అతిక్రమించి మర బోట్లు తిప్పితే సీజ్ చేస్తా

**-ఆత్మకూర్ రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి**



**కొత్తపల్లి: జనవరి 17 పల్లె వెలుగు** తెలంగాణ రాష్ట్రంలోని కొల్లాపూర్ నియోజకవర్గంలోని సింగోటం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి జాతర సందరరేగా మరబోట్ల పై క ృషా?నదిని ప్రయాణికులను తరలిస్తే బోట్లు సీజ్ చేస్తామని ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని క ృషా?నది పరివాహన ప్రాంతమైన సిద్దేశ్వరం వద్ద ఉన్న మరబోట్ల ఘాటును తనిఖీ చేశారు. అక్కడ ఉన్న రెవెన్యూ, పోలీసు సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని క ృషా? నదిలో ఎలాంటి మర బొట్లు తిరగరాదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సింగోటం జాతరకు వెళ్లే ప్రయాణికులు బస్సులలో వెల్లేలా ప్రయాణికులకు అవగాహన కల్పించాలన్నారు. బోట్ల మీద ప్రయాణం ప్రమాదకరమని ఎవరు ప్రయాణం చేయరాదు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు వచ్చేదాకా బోట్ల నిర్వాహకులు క ృషా? నదిలో బోటు తిప్పరాదని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి నదిలో మరబోట్లలో ప్రయాణికులను చేరవేస్తే చట్టపరమైన చర్యలతో పాటు అలాంటి వ్యక్తుల బోట్లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. సిద్దేశ్వరం ఘాటు వద్ద విధులు నిర్వహిస్తున్న పలు శాఖల అధికారులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సీఐ వెంట పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## పల్లాకు తెగులు నుండి పంటను రక్షించుకోవచ్చు

### పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి
### మండల వ్యవసాయ అధికారి కే. మహేష్




**కొత్తపల్లి : జనవరి 17 పల్లె వెలుగు** మండలంలోని దుద్యాల మరియు కొక్కెరంచ గ్రామాలలో లిపొలం పిలుస్తుంది కార్యక్రమన్ని మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.మండల వ్యవసాయధికారి మాట్లాడుతూ... మినుములో వచ్చే తెగులు గురించి వాటి యొక్క యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగింది. పల్లాకు తెగులు జెమిని వైరస్ వలన వచ్చే తెగులు. నివారించవచ్చు తొలిదశలో ఈ వైరస్ తెగులు ఆశించినట్లయితే పైరు గిడసబారిపోయి, పూత పూయక, ఎండిపోతుంది. పైరులో 40-45 రోజుల తరువాత ఆశించినట్లయితే కాయలు పసుపుబారి వంకరలు తిరిగిపోతాయి. ఈ వైరస్ తెల్లదోమ ద్వారా మాత్రమే వ్యాప్తి చెందుతుంది. పొలంలో అక్కడక్కడా 20-25 ఎకరమునకు జిగురు పూసిన పసుపు రంగు రేకులు /అట్టలు పళ్లాలను తెల్లదోమ / ఉంచినట్లయితే ఉనికిని మరియు ఉద ృతిని అంచనా వేసుకోవచ్చు. కాని పల్లాకు తెగులు వ్యాప్తికి ఒకటి లేక రెండు తెల్లదోమలు ఉన్నా సరిపోతుంది. తెల్లదోమ కనిపించిన వెంటనే పురుగు మందులు పిచికారీ చేసినట్లయితే పల్లాకు తెగులు బారి నుండి పంటను రక్షించుకొనవచ్చు. విత్తిన 15 లేక 20 రోజులకు ఒకసారి వేపనూనె 5 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి లేక 5 శాతం వేప గింజల కషాయం కానీ పిచికారీ చేసినట్లయితే పంటను తెల్లదోమ ఆశించకుండా కాపాడుకోవచ్చు. అంతేకాక అప్పటికే పంటలో ఉన్న తెల్లదోమ గుడ్లను మరియు పిల్ల పురుగులను కూడా నాశనం చేసినట్లు అవుతుంది. అంతరవాహిక తెల్లదోమ నివారణకు కీటకనాశినులైన ఎసిఫేట్ 1.0 గ్రా. లేక ప్రొఫెనోఫాస్ 1.5 మి.లీ లేక ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేక థయోమిథాక్సామ్ 0.2 గ్రా. ఏదేని ఒకదానికి ఒక లీటరు నీటికి కలిపి తెల్లదోమ ఉధ ృతిని బట్టి మందును మార్చి మార్చి 10-15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలని సమావేశంలో సూచించడం జరిగింది. అలాగే కంది పంటలో వచ్చే ఎండు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడి ని 8-10 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా లీటర్ నీటికి 3 గ్రా. చొప్పున కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును మొదల్లు తడిచే విధంగా పిచికారీ చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. రబీ సీజన్ లో పంటలు వేసిన ప్రతి రైతు స్థానిక రైతు సేవ కేంద్రం నందు పంట నమోదు చేసుకుని ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు. ఖరీఫ్ సీజన్ నందు కంది పంట సాగు చేసి పంట నమోదు చేసుకున్న రైతులు అందరూ సంబంధిత రైతు సేవా కేంద్రం నందు ప్రభుత్వ మద్దతు ధర రూ.7550/- కి కందుల కొనుగోలు కొరకు ముందస్తుగా నమోదు చేయించుకోవాలి. పిఎసిఎస్ సొసైటీ బ్యాంక్ నందు ఖాతా కలిగిన రైతులు అందరూ ఆయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రం మరియు సచివాలయాల నందు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలి.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జే. శేషు,అశోక్ కుమార్, ఎంపిఈఓ పల్లవి,గ్రామ తలారి, మరియు రైతులు పాల్గొన్నారు.

## యుగ పురుషుడు ఎన్టీఆర్ కు నివాళి

తరాలు మారినా తరగని కీర్తి కొందరికే సాధ్యం! కథానాయకుడిగానే కాకుండా రాజకీయ నాయకుడిగా కూడా అగ్రశ్రేణి పీఠాన్ని అందుకున్న విశ్వవిఖ్యాతుడు ఎన్టీఆర్

రాజకీయ పార్టీ నెలకొల్పిన తొమ్మిది నెలల్లో అధికారాన్ని కైవసం చేసుకుని అదుతే పాలనాధీశుడుగా తెలుగు ప్రజల హ ృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయిన నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందరరేగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. (జనవరి-18, ఎన్టీఆర్ గారి వర్ధంతి) కదిరికోట ఆదెన్న, టిడిపి నాయకులు, ఎమ్మిగనూరు




## ఈ నెల 20 నుంచి శ్రీవారి సర్వదర్శనం

శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం ఈ నెల 19న ముగియనున్న నేపథ్యంలో సర్వదర్శన ఏర్పాట్లపై... అదనపు ఈవో వెంకయ్యచౌదరి, ఇతర అధికారులతో కలిసి తితిదే ఈవో జె శ్యామలరావు గురువారం సమీక్షించారు. తిరుమల, : శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం ఈ నెల 19న ముగియనున్న నేపథ్యంలో సర్వదర్శన ఏర్పాట్లపై... అదనపు ఈవో వెంకయ్యచౌదరి, ఇతర అధికారులతో కలిసి తితిదే ఈవో జె శ్యామలరావు గురువారం సమీక్షించారు. తిరుమల ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం ఎస్ఎస్ టోకెన్ల జారీ శుక్రవారం ముగిసే అవకాశం ఉందని ఈవో తెలిపారు. 'ఈ నెల 20న సర్వదర్శనం కోరే భక్తులకు 19న తిరుపతిలో సాధారణ ఎస్ఎస్ టోకెన్లు జారీ చేయరు. భక్తులు సర్వదర్శనం క్యూలైన్లో ప్రవేశించి నేరుగా శ్రీవారి దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది. 19న ఆఫ్లైన్లో శ్రీవాణి దర్శన టికెట్లు జారీ చేయరు. 20న తితిదే ప్రొటోకాల్ భక్తులకు మినహా మిగిలిన వారికి వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...



**చాగలమర్రి జనవరి 17 పల్లె వెలుగు** చాగలమర్రి మండలం చక్రవర్తుల పల్లె గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన బైకు ప్రమాదంలో దువ్వూరు మండలం క ృష?ం పల్లె గ్రామానికి చెందిన బాల గాని నాగరాజు (52) అక్కడికక్కడే మ ృతి చెందాడు. దువ్వూరు మండలం క ృష?ంపల్లి కి చెందిన నాగరాజు ఆర్ .క ృషా?పురం గ్రామానికి వేరుశెనగ విత్తనాలు కొనుగోలు చేయడానికి వస్తుండగా చక్రవర్తులపల్లె గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న బైకు ఢీకొంది. ఈ ప్రమాదంలో బాచేపల్లి గ్రామానికి చెందిన మణికంఠ అనే యువకునికి తలపై ఎడమ కాలు ఫ్యాక్చర్ అయింది. క్షతగాత్రులను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించిన తపస్?




**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 17 పల్లె వెలుగు** రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ బలపరిచిని ముగ్గురు అభ్యర్థులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్?) మద్దతు ప్రకటించింది. శుక్రవారం హయత్? నగర్? లో తపస్? రాష్ట్ర కమిటి, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి హన్మంతరావు, నవాత్ సురేష్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్? %--% నిజామాబాద్? %--% మెదక్? %--% ఆదిలాబాద్? ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, ఉమ్మడి కరీంనగర్? %--% నిజామాబాద్? %--% మెదక్? %--% ఆదిలాబాద్? పట్టభద్రుల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి, ఉమ్మడి వరంగల్? %--% ఖమ్మం %--% నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డి తపస్? సమావేశానికి హాజరై ఈ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్? రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించి ఉపాధ్యాయుల సమస్యలపై చట్టసభలో మాట్లాడేలా చేయడంలో తపస్? కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఇప్పుడు బీజేపీ బలపరిచిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందరరేగా తపస్? రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో మాట్లాడి సంపూర? మద్దతు ప్రకటించింది. ఈ సమావేశం లో అభ్యర్థులు మల్క కొమరయ్య, సీ. అంజిరెడ్డి, పులి సరోత్తం రెడ్డి, ఏబీఆర్?ఎస్?ఎం ప్రతినిధులు లక్ష్మణ్ జీ, విష?వర్ధన్ రెడ్డి, వెంకట్రావు, రాష్ట్ర పదాధికారులు నరేందర్ రావు, పాపిరెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు బండి రమేష్, తెల్కలపల్లి పెంటయ్య, రామక ృష? రెడ్డి లు పాల్గొన్నారు.



## కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానం లో అమ్మవారికి ఒడిబియ్యం, మెట్ల పూజ



**నంద్యాల ప్రతినిధి. జనవరి 17 . పల్లె వెలుగు**నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలో వెలిసిన ప్రశస్తమైన అతి పురాతనమైన శ్రీ కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానం లో శుక్రవారం రోజున పల్లకి సేవ చతుర్ధ వార్షికోత్సవం సందరరేగా అమ్మవారికి అభిషేకం, ఒడిబియ్యం, మెట్ల పూజ కార్యక్రమంను పల్లకి సేవ టీం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వెదుర్ల రామచంద్ర రావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి (సీనియర్ న్యాయవాది), చెన్నమరాజ వసుంధర దేవి తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు శేగు నాగేశ్వరరావు , నూకల శ్రావణ్ కుమార్ విచ్చేసియున్నారు అమ్మవారి క ృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో పల్లకి సేవ టీం సభ్యులు అంబరీష్ రావు టీం సభ్యులు ముఖ్య అతిథులను సత్కరించారు

# దివంగత నేత నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా



**ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహనీయుడు, ప్రజల ఆరాధ్య దైవం, ఎన్ టీ ఆర్ .**

నంద్యాల బ్యూరో. జనవరి 17 . పల్లె వెలుగు


భారతదేశంలో ప్రముఖ చలనచిత్ర నటుడు, దర్శకుడు, రాజకీయ నాయకుడు,




తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మూడు పర్యాయాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసిన గొప్ప మహెూన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు సినీ నటుడిగా అనేక వైవిధ్య భరితమైన పాత్రలను పోషించిన గొప్ప ప్రతిభావంతుడు ఆయన పట్ల దేశంలో ప్రజలందరికీ గౌరవభావం ఉంది. ఆయన రాముడిగా, క ృష?డిగా రావణుడిగా, సుయోధనుడుగా, కరు?డుగా, వెంకటేశ్వర స్వామిగా, ఇలా అనేక విధాలుగా ఆయన నటించిన పాత్రలు ఎంత రక్తికట్టాయంటే సాధారణ ప్రజలు ఆయన పోలికతోనే దేవుళ్లను నేటికీ తలచుకుంటుంటారు. పౌరాణికంలో ఈ ప్రపంచంలో ఆయనను మించిన మరో నటుడు లేరని చెప్పాలి. ఒక మారుమూల గ్రామంలో దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఒక గొప్ప వ్యక్తి సినిమా రంగంలో మహానటుడిగా మరియు సూపర్ స్టార్ అయినప్పటికీ 1956 వ సంవత్సరము నుండి ఆయన పార్టీ పెట్టినప్పటికీ 27 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ఏలిన కాంగ్రెస్ పార్టీని పడగొట్టి రాజకీయాలలో చరిత్రను స ృష్టించి తిరగరాసినారు. ఆయన ఒక రాజకీయ దురంధరుడు., మన జీవితంలో ఎగుడు, దిగుడులు అనేకం చూశాడు నందమూరి తారక రామారావు గారు సుమారు మూడున్నర దశాబ్దాల పాటు టాలీవుడ్ లో ఎదురులేని ఆదిత్యం ప్రదర్శించారు ఒక వెలుగు వెలిగిన గొప్ప మహెూన్నతుడు తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 మాసాలలోనే ఎన్నికల తుఫాను స ృష్టించి విజయ్ బేరి మ్రోగించాడు. ఎన్టీఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేక రాజకీయ సామాజిక సంస్కరణలు ప్రవేశపెట్టారు పేదల కొరకు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. ఆయన అత్యున్నత శిఖరంలాగా వెలుగొందారు. లౌకిక విలువలు కలిగిన గొప్ప నాయకుడు, శక్తిమంతుడు మూర్తిభవించిన రాజకీయ దురంధరుడు తాను నమ్మిన నైతిక సూత్రాలకు సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవారు, నేటికీ జనం హ ృదయాలలో నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, నటరత్న, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న డాక్టర్ నందమూరి తారకరామారావు గారు అని చెప్పాలి.


ప్రపంచ దేశాలకు తెలుగువారి కీర్తిని చాటిన ఎన్టీఆర్


నందమూరి తారక రామారావు స్వశక్తి పైన పైకి వచ్చిన వ్యక్తి ఆయన ఒక గొప్ప మహెూన్నతమైన కళాకారుడు నిరుపేదలకు,పీడితులకు, దరిద్రులకు, కొత్త జీవితాన్ని ప్రసాదించాలని ఒక సంకల్పంతో ప్రజల కోసం ఆరాటపడిన రాజకీయవేత్త, స్వయంగా పేదరికం అనుభవించిన మనిషి,డబ్బు విలువ తెలిసిన వ్యక్తి. కష్టపడి పనిచేయడంలో,కటోరమైన క్రమశిక్షణతో జీవించడంలో విశ్వాసంతో జీవితాన్ని కొనసాగించిన వ్యక్తి. తనకు హ ృదయంలో కలిగిన లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన ఆలోచనలు పెట్టుకుని దానిని సాధించేందుకు క్రమశిక్షణతో అహర్నిశలు కష్టపడి ప్రయత్నించి అసాధ్యం ఏమీ లేదని అటు సినిమా





రంగంలో, ప్రపంచంలోను ఇటు రాజకీయ రంగంలో రాణించి నిరూపించిన మహానుభావుడు. రాజకీయాలలో ఆయన ప్రవేశించకపోయి ఉండుంటే సామాజిక వర్గాలకు న్యాయం జరిగేది కాదు. పురాణ పాత్రలతో జీవించిన ఎన్టీఆర్ ను ప్రజలు దేవుడి రూపంలో గుర్తుపెట్టుకుంటూ ఆయనను ఆరాధిస్తున్నారు. మనువాద కాంగ్రెస్ కోటలను కూల్చి రాజకీయాలలో మరో సామ్రాజ్యాన్ని జయించిన వ్యక్తి. దశాబ్దాలుగా తెలుగువారు, మద్రాస్ రాష్ట్రం పౌరులు ఒకటేనని ఉత్తరాది పౌరులు అనుకుంటూ ఉన్న పరిస్థితులలో తెలుగువారు వేరేనని, తెలుగు భాష మాట్లాడే తెలుగు జాతి వేరేనని, తెలుగు ,వెలుగు వేరనని నిరూపించిన మహా మనిషి. తెలుగువారి ఆత్మగౌరవానికి, వారి ఔన్నత్యానికి, జాతీయ స్థాయిలో పెద్దపీట వేసిన మహెూన్నతుడు. తెలుగుజాతి పట్ల ,తెలుగు భాష మాట్లాడే ప్రజల పట్ల, తెలుగు సంస్క ృతి పట్ల, కట్టు బొట్టు పట్ల, ఆయన అంకిత భావం సాటిలేనిది. ఆయనతో పోల్చదగిన వ్యక్తి మరొకరు ఈదేశ చరిత్రలో పుట్టలేరు మనకు కనిపించరు అని చెప్పాలి. భారతీయ సినిమా రంగానికి ,రాజకీయ రంగానికి, నందమూరి తారక రామారావు ఆ మహానుభావుడు చేసిన సేవలను ప్రభుత్వాలు గుర్తించిన, గుర్తించకపోయినా, మనువాదుల కాంగ్రెస్ పార్టీ అధిపత్యాన్ని,ఎదిరించి పోరాడటానికి అవసరమైన గుండె ధైర్యం, విజ్ఞానంతో, రాజకీయ మెలకువలతో, మహెూన్నతమైన స్ఫూర్తి ప్రదర్శించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారు. పేదలను, పీడితులను, అభాగ్యులను, ఉద్ధరించాలన్న ద ృఢమైన అంకితభావముతో సేవ చేసిన అద్వితీయమైన మహెూన్నతుడు. ఆయనను ఎవరు చేరుకోలేరు, అలాంటి వ్యక్తి చరిత్రలో.... పుట్టలేరు! నందమూరి తారక రామారావు ఆయనకు ముందు కానీ, ఆయన తర్వాత కానీ, ముఖ్యమంత్రిగా పని చేసిన వారిని ఎవరిని కూడా ఆయనతో పోల్చడానికి వీలు లేదు.ఎందుకంటే పేదలను మనువాద రాజకీయ పార్టీ నాయకులు పేద వర్గాలను విస్మరించినారు, వారికి కూడు, గుడ్డ,లేకుండా బానిసలుగా చూశారు. అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను వస్త్రాదరణలో, ఆయన వ్యక్తిత్వంలో, ఆయన అలవాట్లో, ఆయన గొప్పగా మాట్లాడే సంభాషణలలో, ఆయన నూటికి నూరు పాలు పదహారుఆనాల తెలుగువారు ఆత్మగౌరవాన్ని కోరుకున్న అద్వితీయమైనటువంటి గొప్ప మనసున్న మహానుభావుడు. పేదల కోసం సేవ చేయడానికి వారి యొక్క రుణాన్ని తీర్చుకోవడానికి 1983 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అసాధారణ విజయాన్ని సాధించినది. జాతీయ స్థాయిలో ప్రతిపక్షాన్ని ఏకం చేయడానికి , నడుం బిగించడానికి ముందు తరాల వారికి, ఉత్తరాదివారికి తెలుగువారు అంటే వారి యొక్క ఉన్నత స్థితిని గుర్తు చేయించగలిగారు. అలాంటి వారి కోసం పనిచేసిన మహా మనిషి. రాజకీయాలలో తెలుగువారి కీర్తి ప్రతిష్టలను పతాకను హిమాలయ పర్వతాలు ఎత్తుకు ఎగురవేసిన కథానాయకుడిగా ఆయన ఎప్పటికీ మన మధ్యనే మహెూజ్వలముగా వెలుగుతూనే ఉంటాడు. అలాంటి మహానుభావుడు మే 28వ తారీఖున 1927 వ సంవత్సరంలో క ృషా?జిల్లా గుడివాడ తాలూకాలోని నిమ్మకూరులో ఆయన జన్మించారు. జనవరి 18 వ తారీఖున 1996 సంవత్సరంలో 72 సంవత్సరాల వయస్సులో ఆయన తుది శ్వాస విడిచారు. 1956 సంవత్సరంలో రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ అవినీతి, అసమర్థ పాలన నుండి తెలుగు ప్రజలు జీవించే ఆంధ్రప్రదేశ్ను విముక్తి చేయడానికి ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ప్రచారం కోసం రథయాత్రలు ఉపయోగించిన మొట్టమొదటి నాయకుడు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం జనవరి 9 వ తేదీన 1983 వ సంవత్సరమున రాష్ట్రానికి పదో ముఖ్యమంత్రిగా మొట్టమొదటి కాంగ్రెస్ ఇతర ముఖ్యమంత్రిగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. 19 83 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభా ఎన్నికలలో రాష్ట్ర అసెంబ్లీలోని 294 స్థానాలకు గాను 202 స్థానాలను గెలుచుకొని తెలుగుదేశం పార్టీ సంపూర? మెజార్టీతో గెలుపొందించారు. నందమూరి రామారావు గారి మాట ఓ సంచలనం, రాజకీయాలలో ప్రభంజనం, ప్రతి తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం, ప్రజాహితం కోసం, ప్రజాహితం పాలనకు నిలువెత్తు రూపం. సంక్షేమ పథకాలకు తారక మంత్రం ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర రాజకీయాలలో ఇటు దేశ రాజకీయాలలోనూ బలీయమైన శక్తిగా ఎదిగిన వ్యక్తి నందమూరి తారక రామారావు. అందుకు ఆయనకు మనమందరం ఘన నివాళులు అర్పిస్తూ ఆయన ఆశయాలను ముందుకు కొనసాగిస్తారని ఆయన భావజాలాన్ని సమాజంలోకి తీసుకెళ్తారని కోరుకుందాం.





# కలెక్టరేట్ లోని కార్యాలయాలు రేపు స్వఛతే దివస్ ను పాటించాలి...

### ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు...



**కర్నూలు, పల్లె వెలుగు** .....కలెక్టర్ కాంప్లెక్స్ లోని అన్ని కార్యాలయాలు రేపు స్వఛతే దివస్ ను పాటించి తమ కార్యాలయాలను శుభ్రపరచు కోవలసిందిగా ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు కోరారు.

శుక్రవారం సాయంకాలం కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని కార్యాలయాల అధికారుల సమావేశాన్ని ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు నిర్వహించారు. రేపటినుండి ప్రతినెల మూడవ శనివారం రోజును స్వఛతే దివస్ గా పాటించవలసిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వఛ ేఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ ఇచ్చే మార్గదర్శకాలను అనుసరించి జిల్లాలో అన్ని ప్రాంతాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించినందున కలెక్టరేట్ కాంప్లెక్స్ లో గల అన్ని కార్యాలయాలు ఎల్లప్పుడు తమ కార్యాలయాలు మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందిగాకోరారు. అవకాశమున్న కార్యాలయాలు పూల మొక్కలను పెంచుతూ పరిసరాలను సుందరంగా ఉంచుకోవాల్సిందిగా కోరారు. ఈ సమావేశానికి పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీనివాసులు , జిల్లా కోపరేటివ్ అధికారి రామాంజనేయులు , ఇన్చార్జి చీఫ్ ప్లానింగ్ అధికారి భారతి మరియు ఇతర కార్యాలయాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో మోటార్ సైకిల్ ఢీ భార్యా భర్తకు తీవ్ర గాయాలు.





**రుద్రవరం ప్రతినిధి జనవరి 17పల్లె వెలుగు** మండలంలోని చిన్న కంబలూరు మెట్ట సమీపంలో శుక్రవారం ఆటో మోటార్ సైకిల్ డి కొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్ర రక్త గాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకుశుక్రవారం రుద్రవరం లోని పడమటి వీధిలో నివాసముంటున్న హుస్సేన్ వలి ,సోఫియా దంపతులిద్దరూ మోటార్ సైకిల్ పై గాజులపల్లికి వెళు తుండగా గోవింద పల్లె నుండి రుద్రవరం కు వస్తున్న ఆటో చిన్న కంబలూరు మెట్ట వద్దకు రాగానే రెండు వాహనాలు ఎదురుదురుగా ఢీకొనడం జరిగిందన్నారు . ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ పై వెళుతున్న భార్యాభర్తలిద్దరికీ తీవ్ర రక్త గాయాలు కాగా ఆటోలో వస్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయని వారు తెలిపారు. గాయపడిన వారందరినీ చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శులపై నల్గొండ కలెక్టర్ మానవత్వం!




పంచాయతీ కార్యదర్శులపై నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మానవత్వం చాటుకున్నారు. నల్గొండ జిల్లాలో దాదాపు 99 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా నెలల తరబడి విధులకు గైర్హాజరయ్యారు. ఇందులో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, రెగ్యులర్ కార్యదర్శులు ఉన్నారు. ముందస్తు అనుమతులు లేకుండా దీరికాలం విధులకు గైర్హాజరైతే అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెన్షన్ వేటు పడే అవకాశాలు ఉంటాయి. అయితే కలెక్టర్ ఇలా త్రిపాఠి మాత్రం మానవతా ద ృక్పథంతో వారిని సస్పెండ్ చేయకుండా సర్వీస్ బ్రేక్తో విధుల్లోకి తీసుకున్నారు.

# ఘనంగా టిడిపి 6 వార్డు ఇంచార్జి పల్లె వెంకటసుబ్బయ్య , చిన్నారి రహిస తహరా పుట్టినరోజు వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 17 . పల్లె వెలుగు** నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన టిడిపి 6 వార్డు ఇంచార్జి పల్లె వెంకటసుబ్బయ్య , చిన్నారి రహిస తహరా (నంద్యాల టౌన్ 27వ వార్డు టిడిపి నాయకులు ఖాజా మొహిద్దిన్ కుమార్తె ) పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు . అనంతరం కేక్ కటింగ్ చేయడం జరిగిందిఈ సందఠరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో 20 సంవత్సరాలు పైగా ఉంటూ ప్రజల సమస్యలపై పలు రకాలుగా ఉద్యమాలు చేసి అదేవిధంగా జిల్లా , రాష్ట్ర పిలుపులో భాగంగా అనేక కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేసిన వ్యక్తి 6 వార్డు ఇంచార్జి పల్లె వెంకటసుబ్బయ్య అని వారి పుట్టినరోజు సందఠరేగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలియజేశారు అదే విధంగా నంద్యాల టౌన్ 27 వ వార్డు టిడిపి నాయకులు ఖాజా మొహిద్దిన్ కుమార్తె రహిస తహరా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఫిరోజ్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో 27వ వార్డు టిడిపి నాయకులు ఖాజా మొహిద్దిన్ గారి కుమార్తె మల్లెల విజయభాస్కర్, కొల్ల భాష, బోయ వెంకటేశ్వర్లు, విజయ్, సురేష్, ప్రకాష్ , అల్తాఫ్, వెంకట్ , పల్లె భీమ శంకర్ , పల్లె నారాయణ , మౌలాలి భాష , సుంకన్న , రవి , మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు





## ఇంటర్నషిప్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. జనవరి 17 .పల్లె వెలుగు**

ఏపీఎస్ఎస్డిసి వారు పీఎం ఇంటర్న్షిప్ ప్రోగ్రాం ద్వారా యువతకు ప్రముఖ కంపెనీలు లేదా పరిశ్రమల నందు ఇంటర్నషిప్ అవకాశములు ఉన్నాయని వాటికి సంబంధించిన పోస్టర్ని ఈ రోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ విడుదల చేయడం జరిగింది.అర్హులు: ఎస్ఎస్సి పాలిటెక్నిక్, ఐటీఐ, బీఏ, బీఎస్సీ, బీఫార్మసీ, బీబీఏ వంటి డిగ్రీ ఉండాలి.వయస్సు:లి 21-24 సం//లు

స్టైఫెండ్: 5,000/- నెలకు మరియు 6,000/- ముందు కల్పిస్తారు

వ్యవధి: 12 నెలలు భీమా సౌకర్యం: పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్షా బీమా యోజన

నమోదు లింక్: ప్రముఖ టాప్-500 కంపెనీల్లో కోటి మందికి నైపుణ్యాలు కల్పించేందుకు ఈ స్కీమ్ ఉద్దేశించింది. రూ. 800 కోట్ల ఖర్చుతో ప్రారంభించార.

**మరిన్ని అర్హతలు:**

అభ్యర్థులు రెగ్యులర్ కోర్సులో ఎన్ రోల్ అయ్యి ఉండకూడదు.

ఆన్లైన్, దూరవిద్య కోర్సులను అభ్యసించవచ్చు_? ప్రస్తుతం ఫుల్ టైం ఉద్యోగం చేస్తున్న వారు అనర్హులు.

కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ.8 లక్షల కంటే ఎక్కువ ఉండకూడదు.



**ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉండకూడదు.**

**వివరములకు :బాలు : 6300324076**

మస్తాన్ : 8297812530.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఏపీ స్కిల్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి, 36వ వార్డు టిడిపి ఇన్చార్జ్ మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.

# నేటి గురువులే రేపటికి పునాదులు

### 1988 పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ప్రిన్సిపాల్ హరినాథ్ రెడ్డి



**కర్నూలు పల్లె వెలుగు** .... మనం మన స్నేహం తో 1988 పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఘనంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం హరినాథ్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎత్తుకు ఎదుగు ఎదిగిన ఉపాధ్యాయులను మర్చిపోరాదని ప్రిన్సిపాల్ విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.కలిసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అందరూ కలిసి ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో కేకు కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసి తదనంతరం భోజన కార్యక్రమాలు చేపట్టారు.



ఏర్పాటు చేసి తదనంతరం భోజన కార్యక్రమాలు చేపట్టారు.

## 1300, లీటర్లు బెల్లపు ఊట ధ్వంసం,, సీఐ కిషోర్ కుమార్,



**ఆత్మకూరు జనవరి 17పల్లె వెలుగు** మండల పరిధిలోని సిద్దాపురం గ్రామ అడవి ప్రాంతంలో పావురాల గుట్ట శుక్రవారం సారా స్థావరాలుపైదాడులునిర్వహించారు,,తయారుసిద్ధంగా ఉన్న1300, లీటర్లబెల్లంఊటను నంద్యాలజిల్లాఎక్సైజ్.సూపరింటెండెంట్ రవికుమార్,అదేశాల మేరకు సిఐ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో దాడలు నిర్వహించారు,

ఈసందఠరేగాఎక్సైజ్.సిఐ కిశోర్ కుమార్ మాట్లాడుతూ నాటు సారా తయారు సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసికేసునమోదుచేశామన్నారు, నాటసార తయారీ విక్రీయం రవాణా చట్టరితే నేరమని అన్నారు అలాగే సార త్రాగడం ప్రాణాంతకం అని ఎన్నో కుటుంబాలు సారా వల్ల చిన్న భిన్నమై న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు,.ప్రతి గ్రామానికి సారా లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకే ఆయా గ్రామాల ప్రజలకు సహకరించి సారాను పూర్తిగా నిర్మించడంలో భాగస్వాములు కావాలని కోరారు, సారాపై ఎలాంటి సమాచారం తెలిపిన

9440902585,9177299067, 8328307774. నంబర్లకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి పేర్లును గోప్యంగా ఉంచుతామని తెలిపారు, ఈ దాడులలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా శ్రీ కృష్ణదేవరాయలు జన్మ దిన వేడుకలు.



**బేతంచెర్ల జనవరి 17(పల్లె వెలుగు** విజయ నగర సామ్రాజ్య విస్తరణ లోఒకరు,వ్యవస్థాపకుడు, కవి, కళా పోషకుడు, స్వర? యుగ పాలన అందించిన మహనీయుడు,శ్రీ కృష? దేవరాయలు జన్మ దిన వేడుకలు శుక్రవారం బేతంచెర్ల మండల కేంద్రంలో కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీ కృష? దేవ రాయలు 1471-జనవరి నెల 17 వతేదీన జన్మించారని ఇప్పటికి 554 వ జన్మదిన వేడుకలను ఆ సంఘం నాయకులు సుబ్బారెడ్డి,జి.కె. హరి, కె.రామకృష?,కౌశిక్ తదితర కాపునాయకులు, కాపులు కలిసి,శ్రీ కృష? దేవరాయలు చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఆయన విజయ నగర సామ్రాజ్య విస్తరణ గురించి సమావేశంలో మాట్లాడారు. ఆయన సేవలను కొనియాడారు.

# ఇంటి స్థలం ను ప్రజాబంధు పార్టీ నాయకుడు కబ్జా చేశారంటూ మహిళా ఆవేదన.



**మా స్థలం మాకు ఇప్పించండి అంటూ మొరపెట్టుకుంటున్న మహిళలు.**

**రోడ్డున పడ్డ బాధిత కుటుంబ సభ్యులు.**

**ప్రశ్నిస్తే బెదిరింపులకు పాటుపడుతున్న పల్లె నాగరాజు**

**నందికొట్కూరు జనవరి 17 పల్లె వెలుగు**
పొట్టకూటి కోసం బ్రతుకు తెరువు కోసం ఇతర జిల్లాలకు వలస వెళ్లిన శ్రమజీవుల స్థలాన్ని ప్రజాబంధు పార్టీ నాయకుడు పల్లె నాగరాజు కబ్జా చేసి బాధితులను రోడ్డుపాలు చేసిన వైనం నందికొట్కూరు లోనే మారుతి నగర్ లో వెలుగు చూసింది. ఈ సంఘటనపై బాధితులు మారుతి నగర్ కాలనీవాసులు తెలిపిన వివరాల మేరకు ఈ విధంగా ఉన్నాయి. నందికొట్కూరు పట్టణంలోనే మారుతి నగర్ సర్వే777,778, మరియు కొన్ని సర్వే నంబర్లలో 2020,లో 34 మంది దళిత మాల సామాజిక వర్గానికి చెందిన వారికి అప్పటి తాసిల్దారు ఇళ్ల పట్టాలు మంజూరు చేసింది. ఇందులో భాగంగానే శెట్టి జయమ్మ వైఫ్ ఆఫ్ నాగన్న వారి కుటుంబ సభ్యులకు ప్లాట్ నెంబర్ 832 స్థలము కేటాయించడం జరిగింది.అయితే వారి ఆర్థిక పరిస్థితి కారణంగా గుంటూరు, తదితర జిల్లాలకు పొట్టకూటి కోసం ఎండుమిర్చి వలస వెళ్లడం జరిగింది.ఇదే అలసగా భావించిన పల్లె నాగరాజ అనే వ్యక్తి పేదల ఇంటి స్థలంపై కన్నేశాడు. క్రిస్టియన్ ప్రార్థన మందిరం పేరుతో సాకుగా చూపి స్థలాన్ని కబ్జా చేసినట్లు బాధితుల ఆరోపిస్తున్నారు. తములేని సమయంలో రేకుల షెడ్డు అక్రమంగా ఏర్పాటు చేసుకొని 2023లో రోడ్డుపాలు చేశాడని కన్నీటి పర్వతమయ్యారు. ఇది ఏమిటని ప్రశ్నించిన కాలనీపై సగ్గేలా విజ్జి, సల్వాదీ రమేష్, మరో ఇద్దరిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కరపత్రాన్ని ముద్రించడంపై తమను బెదిరిస్తూ బ్లాక్మెయిల్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి అతనిపై, విచారించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు సుజిత, అనురాధ, మానస,కవిత, వెంకటేశ్వర్లు, శ్రీను, పుల్లన్న, రమణయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా భార్గవ్ రామ్ జన్మదిన వేడుకలు



**చాగలమర్రి జనవరి 17 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, భార్గవ్ రామ్ జన్మదినం సందర్భంగా చాగలమర్రి మండల కేంద్రంలో టిడిపి కార్యాలయంలో నాయకులు సల్లా నాగరాజు, నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి భార్గవ్ రామ్‌కి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సల్ల నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గెలుపు కోసం పని చేసిన మొదటి సైనికుడు భార్గవ్ రామ్ ఆళ్లగడ్డ నియోజకవర్గానికి టిడిపి పార్టీకి భూమా వర్గానికి ఆయన సేవలు ఎంతో అవసరం అని అన్నారు రాబోయే రోజుల్లో ఆయన ఒక మంచి నాయకుడిగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు రమణారెడ్డి వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి షభా సంజీవరెడ్డి వెంకటేశ్వర్లు నాగేంద్ర దూదేకుల లాలయ్య టైలర్ భాష చోటు అబ్దుల్ కామిశెట్టి రమేష్ వీరయ్య రామతీర్థం బాల దస్తగిరి కసినేని ఓబులేసు వెంకటయ్య సమ్మద్ నరసింహారెడ్డి సుధాకర్ రెడ్డి మహేంద్ర చారి సురేంద్ర ఫరూక్ నారాయణ ఇంతియాజ్ గఫార్ పాల్గొన్నారు

## యాదవ సంఘం నంద్యాల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయల జయంతి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 17 . పల్లె వెలుగు** యాదవ సంఘం నంద్యాల ఆధ్వర్యంలో శ్రీక ృష?దేవరాయల జయంతి కార్యక్రమాన్ని యాదవ సంఘం సభ్యులు నిర్వహించడం జరిగింది.శ్రీక ృష?దేవరాయలు జననం 17-01-1471 నుండి 17-10-1529 వరకు ప్రజల భారత దేశంలో కన్నడ తెలుగు ప్రజల మన్న నలుపొందిన రాజు విజయనగర సామ్రాజ్యాన్ని ఏక చక్రాధి పక్షంగా ఏలినటువంటి రాజు శ్రీక ృష?దేవ ఆంధ్రభోజుడు సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా కన్నడ రాజ్య రమ రమణగా వారు కీర్తించబడ్డారు.శ్రీక ృష?దేవరాయలు చంద్రవంశపు యాదవ వంశస్తుడు ఆముక్తమాల్యద లోని 19 వ పద్యం ప్రకార%శీ% చంద్రవంశపు వంశానికి చెందినవారు అని 22, 23,24 పద్యాల ప్రకారం శ్రీక ృష?దేవరాయలు ముత్తాత యయాతి వంశస్థులు అని తెలుస్తుంది. అందుకుగాను శ్రీక ృష?దేవరాయలు యాదవ వంశస్థులు.నంద్యాల యాదవ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో శ్రీక ృష?దేవరాయల వారికి పూలమాలతో మరియు పుష్పాలతో వారిని కీర్తిని స్మరిస్తూ ఘనంగా యాదవ సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పాడి రైతుల అభ్యున్నతే టిడిపి లక్ష్యం. ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**జూపాడుబంగ్లా జనవరి 17(పల్లె వెలుగు** మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో ప్రభుత్వ సహకారంతో రైతులకు నిర్మించిన నూతన మినీ గోకులం షెడ్లను నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మంద్ర శివానందరెడ్డి ఎమ్మెల్యే గిత్త జయ సూర్య శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో నిర్మించిన మినీ గోకులాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మినీ గోకులం షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం 90 శాతం రాయితీ అందిస్తుందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పలు కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. పాడి రైతులు ఆర్థిక అభివ ృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం లక్ష్యంగా ముందుకెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి గోపిక ృష?, పంచాయతీరాజ్ ఏఈ బషీర్, ఏపీవో గౌరీ బాయ్ ,డిప్యూటీ తాసిల్దార్ నాగన్న, మండల టిడిపి నాయకులు వెంకట్రామిరెడ్డి, సి. గిరీశ్వర్ రెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, జంగాల పెద్దన్న, రవి కుమార్ యాదవ్, సుధాకర్, బాబు, గ్రామ సర్పంచ్ ప్రకాశం ,దేవసహాయం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణానది లో బోట్లు నడిపితే కఠిన చర్యలు తప్పవు.

### కృష్ణానది ఒడ్డున పోలీసులు పహారా. రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం.

**నందికొట్కూరు జనవరి 17( పల్లె వెలుగు )** క ృషా? నదిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు నాటు పడవలు, మర బోట్లు ప్రయాణాలు నిషేధమని, సురక్షితమైన బస్సు ప్రయాణాలు చేసి సింగోటం జాతర వెళ్లవలసిందిగా రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ శివ రాముడు ప్రజలకు సూచించారు. క ృష? నదిపై బోటు పడవలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. శుక్రవారం

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ గ్రామ సమీపంలోని ఉరవకొండ ఘాటు వద్ద పోలీసులు ప్రహర ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో వెలిసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవ వేడుక సందర్భంగా క ృషా? నది పరిహార ప్రాంతంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. క ృషా? నదిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు నాటు పడవలు, మర బోట్లు, నడప రాదని, ఆంక్షలూ నిషేధించారు. ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి వేలామంది భక్తులు, ఆశ్రయించి నాటూ పడవలను ఆశ్రయించి క ృషా? నదిపై ప్రయాణం సాగించేవారు. 2007 జనవరి 18న జరిగిన పడవ ప్రమాదంలో 61 మంది భక్తులు క ృషా?నది నీటి మునిగి ప్రమాదం బారిన పడ్డారు. ఈ సంఘటన ద ృష్టిలో ఉంచుకొని పోలీసులు క ృషా?నది పడవ ప్రయాణం సాగించారు. స్వామివారి రథోత్సవం సందర్భంగా క ృషా? నదిపై పడవలను నడపకుండా నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ముచ్చు మర్రి ఎస్ ఐ శరత్ కుమార్ రెడ్డి, పగిడ్యాల తాసిల్దార్ శివరాముడు, రెవెన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది, ఏర్పాటు చేశారు. సింగోటం జాతర ద ృష్టిలో పెట్టుకొని నందికొట్కూరు ఆర్టీసీ డిపో నుంచి రెండు బస్సులను నడుపుతున్నట్లు వారు వెల్లడించారు.



## కర్ణాటకలో మరో భారీ దోపిడీ... రూ.12 కోట్ల విలువైన బంగారం ఎత్తుకెళ్లిన సాయుధులు




## ఆయుష్మాన్ భారత్ పథకంలో భారీ అవినీతి!: అరవింద్ కేజ్రీవాల్




కేంద్రంలో ప్రభుత్వం మారి దర్యాప్తు చేపడితే ఆయుష్మాన్ భారత్ పథకంలో జరిగిన భారీ అవినీతి గురించి ప్రజలకు తెలుస్తుందని ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ... ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద కుంభకోణమన్నారు. ఇది నకిలీ స్కీమ్ అని సుప్రీంకోర్టు ధ ృవీకరించడం తనకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం లేదు. ఈ నేపథ్యంలో పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-అభీమ్)ను ఢిల్లీలో అమలు చేయడానికి జనవరి 5లోగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో ఒప్పందంపై సంతకం చేయాలని గత డిసెంబర్ 24న ఆమ్ ఆద్మీ ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది.

# శ్రీశైలం మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం





**శ్రీశైలం. జనవరి 17 .పల్లె వెలుగు**

శ్రీశైలం మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుండి మార్చి 1 వరకు జరుగనున్నాయి. 11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించేందుకు ఈరోజు (17.01.2025) కార్యనిర్వహణాధికారివారు ఎం. శ్రీనివాసరావు దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకులు, మరియు వైదికకమిటీతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

సమావేశంలో ముందుగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ సంక్రాంతి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించడం పట్ల సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో వైదిక కమిటీ, అర్చకస్వాములు, వేదపండితులు, శాఖాధిపతులు, విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది అందరు కూడా ఎంతో అంకితభావంతో విధులు నిర్వర్తించారన్నారు. ఉద్యోగులందరి సహాయ సహకారాల వలనే బ్రహ్మోత్సవాలు విజయవంతమయ్యాయన్నారు.

తరువాత విభాగాల వారిగా మహాశివరాత్రి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జిల్లాయంత్రాంగ సహాయ సహకారాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అందరు క ృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధవహించాలన్నారు. ముఖ్యంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్ని విభాగాల వారిని ఆదేశించారు. అన్ని విభాగాల వారు ఇప్పటికే రూపొందించబడిన ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) అనుసరించి ఆయా ఏర్పాట్లలో నిమగ్నం కావాలన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19వ తేదీ ప్రారంభమవుతున్నప్పటికీ, ముందస్తుగానే భక్తులు క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. అందుకే శివరాత్రి పనులను మరింత వేగవంతంగా చేయాలన్నారు. అదేవిధంగా పనులలో పూర్తి నాణ్యత ఉండాలన్నారు. ముఖ్యంగా అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు.

వైదిక సిబ్బంది మరియు ఆలయ విభాగాధికారులు పరస్పర సమన్వయంతో ఉత్సవాలలో జరిగే ఆయా కైంకర్యాలన్నీ ఎలాంటిలోటు లేకుండా సంప్రదాయబద్ధంగా జరిపించాలన్నారు. ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆలయవిభాగానికి సూచించారు.

ఉత్సవాల యందు ఆయా కైంకర్యాలలో సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు.

## బాలుడ్ని బైక్‌తో ఢీకొట్టి దురుసుగా ప్రవర్తించిన కానిస్టేబుల్... కమిషనర్‌కు ఫోన్ చేసిన మంత్రి సురేఖ

ప్రమాదానికి కారణం కావడంతో పాటు కేసు పెట్టుకోవాలంటూ దురుసుగా ప్రవర్తించిన కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలంటూ మంత్రి కొండా సురేఖ ఈరోజు వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి ఆదేశించారు. హన్మకొండలోని కుమార్‌పల్లిలో ఓ బాలుడు రోడ్డును దాటుతుండగా ఓ కానిస్టేబుల్ ద్విచక్రవాహనంతో ఢీకొట్టాడు. బాలుడు ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు కానిస్టేబుల్‌ను ప్రశ్నించారు. అయితే, కావాలని చేయలేదని, కావాలంటే కేసు పెట్టుకోవాలంటూ ఆ కానిస్టేబుల్ దురుసుగా ప్రవర్తించాడని స్థానికులు ఆరోపించారు. ఈ విషయం మంత్రి కొండా సురేఖ వద్దకు వెళ్లింది. కానిస్టేబుల్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మానవత్వం లేకుండా దురుసుగా ప్రవర్తించడంపై మండిపడ్డారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాకు ఫోన్ చేసి కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలుడికి మెరుగైన చికిత్సను అందించాలన్నారు




# శ్రీశైలం సంక్రాంతి బ్రహ్మోత్సవాల ముగింపు



**శ్రీశైలం. జనవరి 17 పల్లె వెలుగు** :శ్రీశైలం సంక్రాంతి బ్రహ్మోత్సవాల ముగింపు

మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని ఈ నెల 11వ తేదీ నుండి నిర్వహిస్తున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ఈ శుక్రవారం ముగియనున్నాయి. ఈ ఉత్సవాల ముగింపులో భాగంగా ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అశ్వవాహనసేవ

ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలో భాగంగా శుక్రవారం సాయంకాలం శ్రీ స్వామి అమ్మవార్లకు అశ్వవాహనసేవ జరిపించబడుతుంది.

ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై వేంచేబుచేయించి ప్రత్యేక పూజాదికాలు చేయబడుతాయి. తరువాత ఆలయప్రాంగణంలో ప్రాకారోత్సవం నిర్వహించబడుతుంది. పుష్పోత్సవం - శయనోత్సవం

ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంకాలం ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకారమండపం వద్ద శ్రీ స్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం జరిపించబడుతుంది. ఈ పుష్పోత్సవంలో శ్రీస్వామిఅమ్మవార్లకు కాగడాలు, ఎర్రగులాబీలు, తెల్లగులాబీలు, పసుపు గులాబీలు, ఎర్రమందారం, తెల్లమందారం, ముద్దమందారం, నందివర్ధనం, గరుడవర్ధనం, కనకాంబరాలు, సుగంధాలు (లిల్లీపూలు), పసుపుచేమంతి, ఊదాచేమంతి, తెల్లచేమంతి, ఎర్రగన్నేరు, తెల్లగన్నేరు, దేవగన్నేరు, ముద్దగన్నేరు, మొదలైన 20 రకాలకు పైగా పుష్పాలు, బిల్వం, మరువం మొదలైన పలు రకాల పత్రాలతో స్వామిఅమ్మవార్లను విశేషంగా అర్పించడం జరుగుతుంది. అదేవిధంగా అరటి, తెల్లద్రాక్ష, నల్లద్రాక్ష, దానిమ్మ, బత్తాయి, కమల, జామ, ఖర్జూరం, యాపిల్, పైనాపిల్, మొదలైన 11 రకాల ఫలాలు కూడా నివేదించబడుతాయి. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లకు ఏకాంతసేవ నిర్వహించి శయనోత్సవం జరిపించబడుతుంది.

కాగా ఈ శయనోత్సవానికిగాను ఆలయప్రాంగణములోని స్వామివార్లశయన మందిరానికి విశేష పుష్పాలంకరణ చేయబడుతుంది















printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com